TIMES OF VARTHA (30-04-24)Ff_times of varha main (13-2).qxd 4/30/2024 5:45 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలంగాణ | మంగళవారం, 30 - ఏప్రిల్ - 2024 | సంపుటి : 16 | సంచిక : 290 | పేజీలు 09 | వెల : 6/-


# రిజర్వేషన్లపై కాంగ్రెస్ అసత్య ప్రచారం

- బిజెపి పార్టీ జాతీయ అధ్యక్షుడు జె పి నడ్డా



**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

అన్ని కులాలకు సమాన రిజర్వేషన్లు కల్పించే ప్రయత్నం చేస్తుంటే, కాంగ్రెస్ ప్రభుత్వం మేము మూడో సారి అధికారం లోకి వస్తే రిజర్వేషన్లు తీసేస్తామని అసత్య ప్రచారం చేస్తుందని బిజెపి పార్టీ జాతీయ అధ్యక్షుడు జె పి నడ్డా అన్నారు. ప్రజలు ఇవన్నీ నమ్మకుండా రాబోయే ఎన్నికలలో బిజెపి పార్టీని గెలిపించాలని ఆయన ప్రజలను అభ్యర్థించారు. లోకసభ ఎన్నికలలో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పోరేషన్‌లో సోమవారం ఆయన రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడ ఉన్న జనాన్ని చూస్తుంటే మల్కాజిగిరి పార్లమెంట్ సీట్ బిజెపి పార్టీ గెలిచినట్లే కనపడుతుందని ఆయన ఉటంకించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ ప్రధానమంత్రి మోడీ నాయకత్వంలో భారత్ దేశ ప్రజలు సుఖ,సంతోషాలతో ఉన్నారని, ప్రపంచ దేశాలు అభద్రతా భావంలో ఉన్నాయన్నారు. అసంఘటిత కార్మికులకు 5 లక్షల రూపాయల ఆరోగ్య భీమా (ప్రతి సంవత్సరం), చిరు వ్యాపారులకు బ్యాంక్‌ల ద్వారా ముద్ర లోన్ ఇస్తున్నామని, మా ప్రభుత్వం కులాలకు, మతాలకు అతీతంగా అన్ని కులాలకు సమాన రిజర్వేషన్లు కల్పించే ప్రయత్నం చేస్తుంటే, కాంగ్రెస్ ప్రభుత్వం మేము మూడవసారి అధికారం లోకి వస్తే రిజర్వేషన్లు తీసేస్తామని అసత్య ప్రచారం చేస్తుందని ఆయన పునరుద్ఘాటించారు. ప్రజలు ఇవన్నీ నమ్మకుండా రాబోయే ఎన్నికలలో బిజెపి పార్టీని గెలిపోయించాలని ఆయన ప్రజలను అభర్థించారు. మే నెల 13న జరిగే మల్కాజిగిరి పార్లమెంటుకు జరిగే ఎన్నికలలో ఈటెల రాజేందర్‌ను గెలిపిం చాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మల్కాజ్‌గిరి బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ మాట్లాడుతూ 10 సంవత్సరాలుగా హైద్రాబాద్‌లో ఎటువంటి మత ఘర్షనలు జరగలేదంటే అది ప్రధాన మంత్రి మోడీ ఘనతేనన్నారు.

## నేడు 'పది' ఫలితాలు



**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

రాష్ట్రంలో పదవ తరగతి ఫలితాలు మంగళవారం(ఏప్రిల్ 30) ఉదయం 11 గంటలకు విడుదల కానున్నాయి. ఎస్‌సిఇఆర్‌టి కార్యాలయంలో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం ఫలితాలను విడుదల చేయనున్నారు. మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు పదో తరగతి పరీక్షలు జరిగాయి. రాష్ట్రంలో ఉన్న 11,469 పాఠశాలలకు చెందిన 5,08,385 మంది పరీక్షలు రాశారు. వీరిలో 2,57,952 మంది బాలురు కాగా, 2,50,433 మంది బాలికలు ఉన్నారు. ఈ పరీక్షలకు సంబంధించిన మూల్యాంకనం ఇటీవల పూర్తి కాగా, వారం రోజుల పాటు ఫలితాల డీ - కోడింగ్ అనంతరం ఈ నెల 30న ఫలితాలను వెల్లడించనున్నారు. ఇందుకోసం విద్యాశాఖ ఏర్పాట్లు చేస్తోంది. ఎన్నికల కోడ్ దృష్ట్యా విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, అధికారులు టెన్త్ ఫలితాలను విడుదల చేయనున్నారు. ఫలితాల కోసం **results.bse.telangana.gov.in**, **results.bsetelangana.org** వెబ్‌సైట్లు చూడాలని ప్రభుత్వ పరీక్షల విభాగం తెలిపింది.

## బీజేపీ ఇచ్చింది 'గాడిద గుడ్డు'



**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

కేంద్రంలోని బీజేపీ సర్కార్ రాష్ట్రానికి చేసిన అన్యాయాలపై కాంగ్రెస్ వినూత్నంగా ప్రచారం చేయనున్నది. సోమవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో బీజేపీ ఇచ్చింది 'గాడిద గుడ్డు' అనే ప్రచారాన్ని ఎమ్మెల్సీ వెంకట్ బల్మూరి, నాయకులు అద్దంకి దయాకర్, సామ రామ్మోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ ప్రచారంలో భాగంగా పలు బ్యానర్లను ఏర్పాటు చేయనున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రం నుంచి ఒక రూపాయి తీసుకుని 43 పైసలు భిక్షం, పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుకు, మేడారం సమ్మక్క, సారాలమ్మ జాతరకు జాతీయ హొదా ఇవ్వకపోవడం, ఆంధ్రప్రదేశ్ పునర్విభజన హామీలను నెరవేర్చకపోవడం తదితర బీజేపీ వైఫల్యాలను ఎండగట్టనున్నట్టు తెలిపారు. ఆ పార్టీ నాయకులు వీటికి సమాధానాలు చెప్పాలని డిమాండ్ చేశారు.

## రైతుల పేరుతో చెరువు మట్టి అనుమతులు

## రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులకు మట్టి తరలింపు..

## పట్టించుకోని ఇరిగేషన్ అధికారులు

7లో..




## ఇంతకాలం ఈడీ, సీబీఐ, ఐటీ

# ఇప్పుడు ఢిల్లీ పోలీసులా?



- బీజేపీ నోటీసు రాజకీయంపై సీఎం ఘాటుగా సమాధానం
- అమిత్ షా వీడియో మార్ఫింగ్ కేసులో 'కాంగ్రెస్'కు నోటీసులు
- గాంధీ భవన్‌లో అందజేసిన ఢిల్లీ పోలీసులు
- రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికలకు పోలింగ్ దగ్గరపడుతున్న వేళ

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

రిజర్వేషన్ల రద్దు అంశంపై కేంద్ర హెూం శాఖ మంత్రి, బీజేపీ జాతీయ నాయకులు అమిత్ షా మాట్లాడిన వీడియో మార్ఫింగ్ కేసుకు సంబంధించి రాష్ట్ర కాంగ్రెస్ సోషల్ మీడియా విభాగానికి ఢిల్లీ పోలీసులు నోటీసులు జారీ చేశారు. సోమవారం సాయంత్రం హైదరాబాద్ గాంధీభవన్‌కు వచ్చిన వారు ఆ పార్టీ అధికార ప్రతినిధి అస్లాం తస్మీన్, పార్టీ సోషల్ మీడియా ఇన్‌ఛార్జి మన్నె సతీశ్‌తోపాటు నవీన్, శివకుమార్‌లకు నోటీసులు ఇచ్చారు. ఇదే కేసులో సీఎం, టీపీసీసీ అధ్యక్షుడైన రేవంత్‌రెడ్డికి కూడా సమన్లు జారీ చేశారనే వార్తలు సామాజిక మాధ్యమాల్లో వైరలవుతున్నాయి. మే ఒకటిన ఫోన్లు తీసుకుని విచారణకు హాజరుకావాలంటూ నోటీసుల్లో పేర్కొన్నట్టు సమాచారం. టీపీసీసీ పేరుతో నిర్వహిస్తున్న ట్విట్టర్ హ్యాండిల్‌లో ఏప్రిల్ 27న ఈ వీడియోను పోస్ట్ చేయడంతో అధ్యక్షుని హెూదాలో ఉన్న రేవంత్‌కు సమన్లు జారీ చేసినట్టు తెలిసింది. ఎడిట్ చేసిన వీడియో ఎక్కడి నుంచి వచ్చింది? ఎవరెవరికి దాన్ని షేర్ చేశారో తెలపాలంటూ ఢిల్లీ పోలీసులు నోటీసుల్లో కోరినట్టు సమాచారం. అమిత్ షా పేరిట వైరలవుతున్న కొన్ని నకిలీ వీడియోలపై ఢిల్లీ పోలీసులు ఆదివారం కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. కేంద్ర హెూంమంత్రిత్వ శాఖ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన వారు దర్యాప్తును చేపట్టారు. షా ఈనెల 23న తెలంగాణలో జరిగిన విజయ సంకల్ప సభలో పాల్గొన్నారు. అక్కడ మాట్లాడుతూ 'భాజపా అధికారంలోకి వస్తే రాజ్యాంగ విరుద్ధమైన ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేస్తాం. వాటిని ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు ఇచ్చేస్తాం' అని వ్యాఖ్యానించారు. దీన్ని కొంతమంది వక్రీకరించి ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల రిజర్వేషన్‌ను రద్దు చేస్తామని షా చెబుతున్నట్టుగా ఎడిట్ చేశారని బీజేపీ ఆరోపిస్తోంది. వీడియో మార్ఫింగ్ కేసుకు సంబంధించి ఢిల్లీ పోలీసులు టీపీసీసీ నేతలకు జారీ చేసిన నోటీసులపై సీఎం రేవంత్ రెడ్డి ఘాటుగా స్పందించారు. సోమవారం కర్ణాటకలో కాంగ్రెస్ ప్రచార కార్యక్రమంలో భాగంగా ఆయన బహిరంగ సభలో మాట్లాడుతూ బీజేపీ నోటీసులకు ఇక్కడ భయపడే వాళ్లెవరూ లేరని సమాధానమిచ్చారు. అలాంటి వాటికి మరింత ధీటుగా బదులిస్తామని హెచ్చరించారు. ఎన్నికల్లో గెలవడానికి బీజేపీ ఇంత కాలం ఈడీ, సీబీఐ, ఐటీలను ఉపయోగించుకున్నదనీ, ఇప్పుడు ఢిల్లీ పోలీసులను ప్రయోగిస్తున్నదని

మిగతా 8లో..

# కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వమే..!



- బీజేపీకి 200 సీట్లు దాటవు
- ఖమ్మం రోడ్‌షోలో మాజీ సీఎం కేసీఆర్
- 12 సీట్లతో కీలకంగా బీఆర్ఎస్

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

కేంద్రంలో బీజేపీకి 200 సీట్లు దాటే పరిస్థితి లేదని దేశం మొత్తం కోడై కూస్తోందని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖరరావు అన్నారు. కేంద్రంలో రాబోయేది సంకీర్ణ ప్రభుత్వమేనని, దానిలో 12 ఎంపీ సీట్లతో బీఆర్ఎస్ కీలకంగా మారుతుందన్నారు. ఖమ్మం లోక్‌సభ అభ్యర్థి నామ నాగేశ్వరరావును గెలిపిస్తే సంకీర్ణ ప్రభుత్వంలో కేంద్రమంత్రి అవుతారని తెలిపారు. మోడీ దాడి నుంచి.. చేతగాని, చేవలేని కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి గోదావరి, కృష్ణా నదులను రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ఖమ్మం, మహబూబాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థులు నామ నాగేశ్వరరావు, మాళోత్ కవిత విజయాన్ని కాంక్షిస్తూ సోమవారం రాత్రి నిర్వహించిన రోడ్‌షో.. ఖమ్మం కాల్వడ్డు నుంచి మయూరి సెంటర్, వైరా రోడ్డు మీదుగా కొనసాగింది. అనంతరం జడ్పీ సెంటర్‌లో మాజీ సీఎం కేసీఆర్ మాట్లాడారు. నరేంద్ర మోడీ గోదావరిపైన ఇచ్చంపల్లి దగ్గర ప్రాజెక్టు కట్టి తమిళనాడు, కర్నాటకకు నీళ్లు తీసుకెళ్తానంటుంటే తెలంగాణ బీజేపీ ఎంపీలు గానీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గానీ ఎందుకు మాట్లాడట్లేదని ప్రశ్నించారు. మోడీ దాడి నుంచి.. చేతగాని చేవలేని కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి గోదావరి, కృష్ణా నదులను రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ఖమ్మం జిల్లా ఇబ్బందులు శాశ్వతంగా తీరాలని 37 టీఎంసీల సామర్థ్యంతో సీతారామ ప్రాజెక్టు చేపట్టామన్నారు. తాను ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో నరేంద్ర మోడీ ఇదే చెప్పినా.. మన వాటా నీళ్లు తేలేదాక.. నా తల తెగిపడినా ఒప్పుకోనని చెప్పా అని తెలిపారు. వీళ్లకు ఓట్లు, సీట్లు, మంత్రి పదవులు కావాలి తప్ప మన నీళు,, పంటలు, రైతులు పట్టరని దుయ్యబట్టారు. మన నిధులు, హక్కులు సాధించుకోవాలంటే.. బీఆర్ఎస్ అయితేనే పేగులు తెగే దాక కొట్లాడతదని అన్నారు.

### ఎన్టీఆర్ వచ్చాకే సంక్షేమం..

రాష్ట్రంలో సంక్షేమం అమల్లోకి వచ్చింది ఎన్టీ రామారావు ముఖ్యమంత్రి అయ్యాకనే అని కేసీఆర్ అన్నారు. పేదలకు బుక్కెడంత బువ్వ దొరికి రూ.2కు కిలో బియ్యం పథకం, భూమిశిస్తు రద్దు, నిజమైన సంక్షేమం అప్పుడే ప్రారంభమైందని తెలిపారు. ఎన్టీఆర్‌కు మించి కార్యక్రమాలు బీఆర్ఎస్ హయాంలో చేసుకున్నామన్నారు. గుంట భూమున్న రైతు చనిపోయినా వారం రోజుల్లో రైతుబీమా ఇంటికి పంపించామని చెప్పారు. ఇప్పుడు ఈ ప్రభుత్వాన్ని రైతుబంధు గురించి అడిగితే చెప్పు తెగ్గుద్దంటున్న మంత్రికి.. రైతుల చెప్పులు నీకంటే గట్టిగా ఉంటాయని చెప్పానన్నారు. తొమ్మిదేండ్లు రెప్పపాటు పోకుండా ఉన్న కరెంట్ ఇప్పుడు ఎక్కడికి పోయిందన్నారు. ఉస్మానియా యూనివర్శిటీకే నీళ్లు ఇచ్చే దిక్కు లేదని తాను భట్టి విక్రమార్కకు ట్వీట్ చేశానన్నారు. చీఫ్ వార్డెన్‌కు సస్పెన్షన్ లెటర్ ఇస్తే.. కరెంట్ కోతలు నిజం కాకుండా పోతాయా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పాలనలో వరి కోతలు.. ఇప్పుడు కరెంట్ కోతలు.. బీఆర్ఎస్ పాలనలో ఎక్కడ చూసినా వరి కోతలుంటే.. ఇప్పుడు రాష్ట్రంలో కరెంట్ కోతలున్నాయన్నారు. సాగర్‌లో నీళ్లున్నా పంటలు ఎండిపోతున్నాయన్నారు. పాలేరు, భక్తరామదాసు ప్రాజెక్టును కూడా ఎండగట్టారన్నారు. రూ.2 లక్షల రుణమాఫీపై ముఖ్యమంత్రి ఎన్ని

మిగతా 8లో..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
30-04-2024


## కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం..



టైమ్స్ ఆఫ్ వార్త. మెండోరా.

ఏప్రిల్(29)సోమవారం చాక్రియల గ్రామంలో బాల్కొండ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాలసునీల్ కుమార్ ఆదేశాల మేరకు గ్రామీణ ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ టీ జీవన్ రెడ్డినే నిజాంబాద్ ఎంపీగా భారీ మెజార్టీతో గెలిపించాలని నేల లింగన్న ఆరేపల్లి మురళి అల్లం మధు ఎం రాము ఎడ్ల లింగు దేవన్న మాజీ సర్పంచ్ ఆరెపల్లి దేవేందర్ గంగాధర్ పుట్ట దేవేందర్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడం జరిగింది

## సీఎంగా కెసిఆర్ లేని తెలంగాణను ప్రజలు ఊహించుకోలేకపోతున్నారు

**పార్లమెంట్ ఎన్నికల్లో బాజిరెడ్డి గోవర్ధన్ భారీ మెజార్టీతో గెలవబోతున్నారు**

**ప్రజల్లో మార్పు మొదలైంది.. మళ్లీ కేసిఆర్ రావాలని కోరుకుంటున్నారు**

**ఎంపీ ఎన్నికల సన్నాహక సమావేశంలో నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా కేసీఆర్ లేని తెలంగాణను ప్రజలు ఊహించుకోలేకపోతున్నారని నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే బీగాల గణేష్ గుప్తా అన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని వర్ని రోడ్ లో గల జనార్దన్ గార్డెన్ లో లోక్ సభ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మాజీ శాసనసభ్యులు గణేష్ బిగాల, భారత రాష్ట్ర సమితి పార్టీ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్, రాజ్యసభ సభ్యుడు సురేష్ రెడ్డి హాజరై మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు తెచ్చారన్నారు. అందులో రూ.200 ఉన్న పెన్షన్ రూ .2000 చేశారని, కళ్యాణ లక్ష్మి రూ.50 వేల నుంచి రూ. 1 లక్ష16 రూపాయలు చేయగా కాంగ్రెస్ ప్రభుత్వం రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. బీఆర్ఎస్ పార్టీకే ఎందుకు ఓటు వేయాలంటే అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చి ప్రజలను ఆదుకున్నది కెసిఆర్ ప్రభుత్వమే ఉన్నారు. ప్రజలను మోసం చేసి గెలిచిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు పెన్షన్, కళ్యాణ లక్ష్మి దిక్కులేదు కానీ కల్యాణ లక్ష్మి రూ.1 లక్ష,16తో పాటు తులం బంగారం ఇస్తానని అబద్ధాలు చెబుతున్నారన్నారు. ఆరు గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అబద్ధాలకు ప్రజలు నాతో పాటు ఎంతోమంది ఎమ్మెల్యేలను పోగొట్టుకున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నీళ్లు లేక, కరెంటు లేక తీవ్ర అవస్థలకు ప్రజలు గురవుతున్నారని చెప్పారు. రైతులు పండించిన పంటలు ఎండిపోతున్నాయి, రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారు అయినా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం చాలా బాధాకరమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల పేరుతో గెలిచి అందులో ఫ్రీ బస్సు తప్ప ఇప్పటివరకు ఏది అమలు చేయడం లేదన్నారు. మార్పు రావాలి మార్పు రావాలి అంటే నీళ్లు కరెంటు లేక మార్పు తీసుకురావడంపై ప్రజలు మండిపడుతున్నారని ఆయన తెలిపారు. మళ్లీ మార్పు రావాలని, ప్రతి గ్రామాల్లో ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. బిజెపి, కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది ఏమీ లేదని, కెసిఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడే అట్టడుగున ఉన్న నిరుపేదలకు అనేక సంక్షేమ పథకాలు అందాయన్నారు. బాజిరెడ్డి గోవర్ధన్ నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారని, ఆయనకు రాజకీయంగా ఎంతో అనుభవం ఉందని, చాలా సీనియర్ నాయకుడని ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీర్వదించి పంపించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రుణమాఫీ చేస్తానని చెప్పి ఇప్పుడు ఆగస్టు 15న చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటిస్తున్న విషయంపై ఆయన సందేహం వ్యక్తం చేశారు. లక్ష్మీ నరసింహ స్వామి మీద ఒట్టు, బాసర అమ్మవారి మీద ఒట్టు అని చెప్పిన రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే ఎందుకు చేయలేదు అని ప్రశ్నించారు. పార్లమెంట్ ఎన్నికల్లోనూ ఇదే డ్రామా చేసి గెలవాలని ఉద్దేశంతో ఇలాంటివి చేస్తున్నారని ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. కావున ప్రజలు ఈ నాలుగు నెలల్లో వచ్చిన మార్పును గమనించి బిఆర్ఎస్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం మేయర్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ దండు నీతు కిరణ్, నగర అధ్యక్షుడు సిర్ప రాజు, నాయకులు సుజాత్ సింగ్ ఠాకూర్, సత్య ప్రకాష్, నుడా మాజీ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, సుదాం రవిచందర్, ఎనగందుల మురళి తదితరులు పాల్గొన్నారు.

## 'సీబీసీ' ఫోటో ప్రదర్శనను ప్రారంభించిన ఎన్నికల సాధారణ పరిశీలకులు, ఆదనపు కలెక్టర్

**ఓటుతోనే చైతన్యవంతమైన ప్రజాస్వామ్యం - ఎన్నికల సాధారణ పరిశీలకులు**

**ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో కీలకం - అదనపు కలెక్టర్ (రెవెన్యూ)**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ప్రతి ఓటరు నిజాయితీతో ఓటు వేయడం ద్వారా చైతన్యవంతమైన ప్రజాస్వామ్యానికి ఊతం ఇవ్వాలని ఎన్నికల సాధారణ పరిశీలకులు ఎలిస్ వజ్ ఆర్, ఐ.ఏ.ఎస్ పిలుపునిచ్చారు. రాబోయే లోకసభ ఎన్నికలలో ఓటింగ్ శాతం పెంపు దిశగా ఓటర్లకు అవగాహన కల్పించేందుకు కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సీబీసీ) ఆధ్వర్యంలో నిజామాబాద్ టిఎస్ఆర్టిసి బస్ స్టేషన్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన 3 రోజుల ఛాయాచిత్ర ప్రదర్శన (ఫోటో ఎగ్జిబిషన్) ను ఎన్నికల సాధారణ పరిశీలకులు ఎలిస్ వజ్ ఆర్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎస్. కిరణ్ కుమార్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఎన్నికల సాధారణ పరిశీలకులు మాట్లాడుతూ.. సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో ఓటర్ చైతన్యం ఛాయాచిత్ర ప్రదర్శన ఏర్పాటు చేయడం అభినందించదగ్గ విషయం అన్నారు. సమాజంలోని విద్యావంతులు, ప్రజలు ఓటు విలువ తెలుసుకొని ప్రజాస్వామ్య పద్ధతిలో నిజాయితీగా ఓటు వేయాలని సూచించారు. యువత ఓటు వినియోగించడంలో నిజాయితీని ప్రదర్శించాలని సూచించారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాట్లాడుతూ... ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు చాలా విలువైనదని, దాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ఓటు హక్కు దేశ సంక్షేమానికి అభివృద్ధికి పునాది లాంటిదన్నారు. డెమోక్రసీని కాపాడుకోవాలంటే ఒకే ఒక్క ఆయుధం ఓటు అన్నారు. ఒక ఓటు ఒక మంచి సమాజాన్ని సృష్టిస్తుందన్నారు. ప్రజాస్వామ్య మనుగడకు ఓటుహక్కే ఆధారమన్నారు. ఈ ఛాయ చిత్ర ప్రదర్శన మే 1వ తేదీ వరకు కొనసాగుతుందని తెలిపారు. ఈ ప్రదర్శనలో 1951 నుంచి ప్రారంభమైన భారత ఎన్నికల చరిత్ర, మొబైల్ యాప్ లు, ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల వరకు అన్ని అంశాలను ప్రదర్శనలో వివరించారు. ఈ కార్యక్రమంలో సీబీసీ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ బి. ధర్మ నాయక్, టిఎస్ఆర్టిసి రీజినల్ మేనేజర్ కే. జానీ రెడ్డి, స్వీప్ జిల్లా నోడల్ ఆఫీసర్ సురేష్ కుమార్, డిడబ్ల్యుఓ ఎస్. కె. రసూల్ బి, ఎన్ వై కే కోఆర్డినేటర్ శైలి, డిప్యూటీ ఆర్ ఎం శంకర్ నాయక్, డిపో మేనేజర్ 2 సాయన్న, ఆకాశవాణి ప్రసార నిర్వహణ అధికారి మోహన్ దాస్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మోడీ నాయకత్వంలోనే దేశ భవిష్యత్తుకు బలమైన పునాది

**ధర్మరక్షణ, దేశ భద్రత మోడీ తోనే సాధ్యం**

**అధికారంలోకి వస్తే యూనిఫామ్ సివిల్ కోడ్ అమలు చేస్తాం**

**ఈ కోడ్ అమలుతో ముస్లిం మహిళల కే పూర్తి భద్రత**

**దేశ భవిష్యత్తు కోసం జనాభాను నియంత్రించుకోవచ్చు**

**తొలిసారి ఓటు వేసే యువత జై శ్రీరామ అంటూ ఓటు హక్కును వినియోగించుకోండి**

**యువ మహిళ సమ్మేళనంలో ఎంపీ అభ్యర్థి అరవింద్**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

భారత ప్రధానిగా నరేంద్ర మోడీ నాయకత్వంలోనే దేశ భవిష్యత్తుకు బలమైన పునాది ఉంటుందని,దేశంలో ధర్మం సుభిక్షంగా ఉండాలన్న, అదేవిధంగా దేశంలోని పౌరులకు సంపూర్ణమైన భద్రత కావాలన్నా అది కేవలం మోడీ పాలన తోనే సాధ్యమని ఎంపీ అరవింద్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఆర్మూర్ రోడ్డు లో గల శ్రీరామ గార్డెన్స్ లో నిర్వహించిన యువ సమ్మేళనానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బిజెపి అధికారంలోకి వస్తే తక్షణమే దేశవ్యాప్తంగా యూనిఫామ్ సివిల్ కోడ్ అమలు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. అలాగే తొలిసారి ఓటు హక్కు వచ్చిన యువత తాము ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు వేసేముందు ఒక్కసారి జైశ్రీరామ్ అంటూ అయోధ్య శ్రీరాముని గుర్తుచేసుకుంటూ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఎప్పుడూ దేశంలో మత కలహాలు, అల్లర్లు, టెర్రరిస్టుల దాడులు ఇలాంటివే దేశంలో జరిగేవని కానీ ప్రధాని మోడీ అధికారంలోకి వచ్చాక దేశంలో ఎక్కడ కూడా కలర్లు జరిగిన దాఖలాలు లేవని, గతంలో కాంగ్రెస్ పాలనలో భారతదేశంలో ఉగ్రవాదుల దాడులు ఇతర విపత్తులు ఎలాంటివన్నా జరిగితే అగ్రరాజ్యమైన అమెరికా వైపు చూస్తూ సాయం చేయండి అంటూ కాంగ్రెస్ నాయకులు ఇతర దేశ ప్రధానులను రాజులను ప్రాధేయ పడ్డారని ఆయన అన్నారు. కానీ ప్రధానమంత్రిగా మోడీ అధికారం చేపట్టాక మన దేశం వైపే అమెరికా లాంటి అగ్రదేశాలు సాయం చేయండి అంటూ మనల్ని అడగాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన యువతకు గుర్తు చేశారు. మరోసారి దేశంలో ప్రధానమంత్రిగా మోడీ దేశంలో అధికారంలోకి వస్తే యువత అభివృద్ధి కోసం స్టార్టప్ ఇండియా కార్యక్రమాన్ని ప్రారంభించారని వివరించారు. దేశంలో కాంగ్రెస్ పాలనలో మూడు వందల స్టార్టప్ లు ఉంటే.. బీజేపీ పాలనలో వీటి సంఖ్య లక్షకుపైగా ఉందన్నారు. దేశం గ్లోబల్ ర్యాంకింగ్ లో మూడో స్థానంలో నిలిచిందని తెలిపారు. యువత స్టార్టప్ లు స్థాపించి తాము ఎదగడంతో పాటు మరికొంత మందికి ఉపాధి కల్పించాలని సూచించారు. అనంతరం యువత ఘనంగా సన్మానించారు. అదేవిధంగా ఎంపీ అరవింద్ తో సెల్ఫీ దిగడానికి యువతులు పోటీపడ్డారు. ఈ సమ్మేళనంలో అర్బన్ ఎమ్మెల్యే దన్పాల్ సూర్యనారాయణ గుప్తా, ఐపీఎఫ్ ప్రతినిధి జితేందర్ వైద్య, బిజెపి సీనియర్ నాయకులు పల్లె గంగారెడ్డి, బీజేవైఎం నాయకులు రాజశేఖర్ రెడ్డి, వొజ్జాల రణదీష్ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

## బాజిరెడ్డికి ఓటు వేస్తే కేసీఆర్ గెలిచినట్లే

**రెండు కోట్ల ఉద్యోగాలు ఎక్కడ మోదీ...?**

**ప్రతి ఒక్కరికి 15 లక్షలు ఏస్తానన్న నల్లధనం ఎక్కడ మోదీ...?**

**నాన్ లోకల్ వ్యక్తి జీవన్ రెడ్డి కావాలా?... పక్కా లోకల్ బాజిరెడ్డి కావాలా?**

**బాండ్ పేపర్ కే పరిమితమైన పసుపుబోర్డు..! రైతులను మోసం చేసిన అరవింద్..!**

**ప్రజలకు మంచి సమయం, ఓటుతో ఎన్నుకునే బాధ్యత మీకు వచ్చింది**

**బాజిరెడ్డి గోవర్ధన్, గణేష్ గుప్తా రామలక్ష్మణులు**

**బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

భారత రాష్ట్ర సమితి పార్టీ తరపున నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గం అభ్యర్థిగా పోటీ చేస్తున్న బాజీరెడ్డి గోవర్ధన్ కు ఓటు వేస్తే పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు కేసీఆర్ కు వేసినట్టేనని బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని నిజామాబాద్ పట్టణలో జనార్ధన్ గార్డెన్ లో నిర్వహించిన పార్లమెంట్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ.. కార్పొరేషన్ ఎలక్షన్ వచ్చినప్పుడు మీ కార్పొరేషన్ పరిధిలో ఉన్న డివిజన్లో మీ తరపున కొట్లాడ్డానికి ఒక కార్పొరేటర్ ను ఎన్నుకుంటారని, మంచి వ్యక్తి అయితే మన కోసం పనిచేస్తాడని, ప్రజల అవసరాలను తీరుస్తాడని, మంచి వ్యక్తికి ఓటు వేసి గెలిపిస్తారో అదేవిధంగా వచ్చే నెలలో 13 తారీకున నిజామాబాద్ పార్లమెంట్ ఎలక్షన్ లో ప్రతి ఒక్కరూ తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. అయితే నాన్ లోకల్ వ్యక్తి జీవన్ రెడ్డి కావాలా? లేక పక్కా లోకల్ బాజిరెడ్డి కావాలా? ప్రజల మధ్యలో ఉండే వ్యక్తి బాజిరెడ్డిని గెలిపించుకోవాలని కోరారు. మోదీ 15 లక్షలు వేస్తానన్న నల్లధనం ఏక్కడ... రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానన్నావ్ ఏక్కడ.. బిజెపి, కాంగ్రెస్ నాయకులు.. దొందు దొందే.. చెప్పేది బారెడు చేసేది శారేడు అన్నారు. వచ్చే నెల 13వ తారీకున ఎంపీ ఎలక్షన్లో భారత రాష్ట్ర సమితి పార్టీకి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లోనూ బిజెపి మోదీ నీ రాముని అడ్డం పెట్టుకొని గెలవాలని ఉద్దేశంతో ఇలాంటివి చేస్తున్నారని కావున ప్రజలు ఈ నాలుగు నెలల్లో వచ్చిన మార్పును గమనించి బిఆర్ఎస్ ను భారీ మెజార్టీతో గెలిపించాలి. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు కే. ఆర్. సురేష్ రెడ్డి, నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే బీగాల గణేష్ గుప్తా, నగర మేయర్ దండు నీతు కిరణ్ శేఖర్,నగర అధ్యక్షులు సిర్ప రాజు, నాయకులు సుజాత్ సింగ్ ఠాకూర్, సత్య ప్రకాష్, నుడా మాజీ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి,సుదాం రవిచందర్,ఎనగందుల మురళి తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో ప్రత్యేక పోలీసు బలగాల కవాతు...



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలో ప్రత్యేక పోలీసు బలగాల కవాతు నిర్వహించారు. రాబోయే లోక్సభ ఎన్నికల దృష్ట్యా ప్రజలు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకునేలా, వారిలో విశ్వాసాన్ని పెంపొందించే చర్యల్లో భాగంగా సోమవారం బీ99, సీఆర్పీఫ్, ఆర్పీఎఫ్ అసిస్టెంట్ కమాండర్ నందవార్ జితేందర్ రామచంద్రతో కలిసితో కలిసి బోధన్ లో కవాతు నిర్వహించడం జరిగిందని ఏసీపీ శ్రీనివాస్ పేర్కొన్నారు. పట్టణ పోలీస్ స్టేషన్ నుండి పట్టణ కేంద్ర సాయుధ బలగాలతో కలిసి ప్రధాన వీధుల గుండా, సమస్యాత్మక ప్రాంతాలలో కవాతు కొనసాగించారు. ఈ కార్యక్రమంలో సీఐలు వీరయ్య, నరేష్, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## వేసవి సెలవుల్లో యూనివర్సిటీలో హాస్టల్ వసతి కల్పించాలి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



తెలంగాణ విశ్వ విద్యాలయంలో వేసవి సెలవుల్లోనూ హాస్టల్ సౌకర్యం కల్పించాలని ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో యూని వర్సిటీ చీఫ్ వార్డెన్ కు వినతి పత్రం అంద జేశారు. ఈ సంద్భంగా యూని వర్సిటీ అధ్యక్షుడు శ్రీశైలం మాట్లాడుతూ యూనివర్సిటీలోని విద్యార్థులు పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్నారు. కావున గ్రూప్ 1 గ్రూప్ 2 పరీక్షా తేదీలను టీఎస్పీఎస్సీ ప్రకటించడంతో విద్యార్థులు వేసవి సెలవులో యూనివర్సిటీలో ఉంటూ పరీక్షలకు సిద్ధం అయ్యేవారికి హాస్టల్ వసతి కల్పించి వారికి న్యాయం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ కమిటీ నాయకులు సాగర్ నాయక్, రాజేందర్, మహేష్, నవీన్, అనిల్, శ్రీను రాథోడ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## సొంతగూటికి చేరిన తాజా మాజీ సర్పంచ్ తారా సింగ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఇదివరకు భారత రాష్ట్ర సమితి పార్టీలో ఉన్న తాజా మాజీ సర్పంచ్ తారా సింగ్ తిరిగి సొంత గుడ్డుకి చేరుకున్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎలక్షన్లో బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన నాకతండా గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ తారా సింగ్ కాంగ్రెస్ పార్టీ 6 గారంటీ హామీలు అబద్దాలని తెలిసి అమలు చేసే అవకాశం లేనందున, కాంగ్రెస్ పార్టీలో ఉన్న నాయకుల ధోరణి నచ్చక తిరిగి ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ పార్టీలో చేరారు. తారా సింగ్ కు పార్టీ కొండవా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. రానున్న ఎంపీ ఎలక్షన్లో గ్రామస్థాయిలో టిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులను సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని ప్రజలకు వివరించాలని బాజిరెడ్డి గోవర్ధన్ సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి లక్ష్మీ నరసయ్య, సీనియర్ నాయకులు పద్మారావు, కృష్ణ, చాకలి సాయిలు, తదితరులు పాల్గొన్నారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
30-04-2024


# తెలంగాణ రాష్ట్రంలోనే అంకాపూర్ వ్యవసాయానికి ప్రత్యేకత ఉంది

**ఉద్యమ నాయకుడిగా కెసిఆర్ కు రెండుసార్లు అవకాశం ఇస్తే ఆకాంక్ష నెరవేర్చలేదు**

**అంకాపూర్ రైతుల మాటామంతిలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డీ**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఎంపీ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి అంకాపూర్ గ్రామ రైతులతో మాట మంతి చేశారు. ఆర్మూర్ నియోజకవర్గ ఎన్నికల పర్యటనలో భాగంగా ఆయన అంకాపూర్ గ్రామాన్ని సందర్శించారు ఈ సందర్భంగా ఆ ప్రాంత రైతులంతా ఆయనకు ఘన స్వాగతం పలికి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ బీజేపీ కి, జీవన్ రెడ్డి కి, అరవింద్ కు వ్యత్యాసం గమనించండన్నారు. రాజకీయాలకు అతీతంగా అండగా నిలిచి, ఎం పి గా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి, ఉర్దూ అకాడెమీ చైర్మన్ తాహెర్ బిన్ హాందాన్, నియోజక వర్గ ఇంఛార్జి ప్రొద్దుటూరీ వినయ్ కుమార్ రెడ్డితో కలిసి నిజామాబాద్ పా ర్లమెంట్ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి అంకాపూర్ గ్రామంలో రైతులతో సమావేశం అయ్యారు. రైతులతో ముచ్చటించి సమస్యలు తెలుసుకున్నారు. ప్లాట్ ఫామ్ లు ఏర్పాటు చేయాలని, డబుల్ బెడ్ రూం ఇళ్లను పంపిణీ చేయాలని రైతులు కోరారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఫ్లాట్ ఫామ్ లు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. రైతుల సమస్యలు తెలిసిన రైతు బిడ్డ జీవన్ రెడ్డికి ఓటు వేసి, ఎంపీగా గెలిపించుకుంటామని ముక్త కంఠంతో నినదించారు. నాలుగు దశాబ్దాలుగా ప్రజా సేవలో ఉంటూ, ప్రజలకు సేవలు అందిస్తున్న, పని చేసే నాయకుడు జీవన్ రెడ్డీ కే తమ ఓటు అంటూ నిందించారు. ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయంలో అంకాపూర్ కు ప్రత్యేకత ఉందన్నారు. రైతులు అందరూ రాజకీయాలకు అతీతంగా మద్దతు తెలుపాలని కోరారు. రాజకీయ పార్టీల ఆలోచన విధానం, పార్టీ అభ్యర్థిని పరిగణలోకి తీసుకొని ఓటు వేయాలనీ కోరారు. ఉద్యమ నాయకుడిగా కెసిఆర్ కు రెండు సార్లు అధికారం అప్పగిస్తే ఆకాంక్షలు నెరవేర్చ లేదన్నారు. ప్రజలు మార్పు కోరి రాష్ట్రంలో కాంగ్రెస్ కు పట్టం కట్టారన్నారు. ఎస్ ఆర్ ఎస్ పి తో ఉత్తర తెలంగాణ సస్యశ్యామలం అయిందన్నారు. విద్యుత్ పై ఆధారపడి సాగు చేసే రైతులకు విద్యుత్ భారం కాకుడదని 2004 లో ఉచిత విద్యుత్ ప్రారంభించినం అన్నారు. మోడీ 2014లో రైతుల ఆదాయం రెట్టింపు చేస్తాం అని చెప్పి పెట్టుబడి రెట్టింపు చేశారన్నారు. బిజెపి పాలనలో కేవలం 1350 నుంచి 2200 వరకు కనీసం రెట్టింపు కూడా చేయలేదన్నారు. చరణ్ సింగ్, స్వామి నాథన్ కు భారత రత్న ఇచ్చి వారి ఆలోచన విధానం మాత్రం అమలు చేయడం లేదన్నారు. కాంగ్రెస్ 2008లో రైతులను రుణ విముక్తులను చేయాలని లక్ష మాఫీ చేసినం అని గుర్తు చేశారు. బిజెపి రైతులకు రుణ మాఫీ చేయడం లేదు కానీ బడా వ్యాపార వేత్తలకు మాత్రం లక్షల కొట్లు మాఫీ చేస్తున్నారన్నారు. పసుపు బోర్డ్ ఐదు రోజుల్లో తెస్తామని చెప్పి ఐదేళ్లు గడిచినా నేటికీ స్పష్టత లేని విధంగా గత ఎంపీ తీరు ఉందన్నారు. తాను చక్కర కర్మాగారం గురించి మాట్లాడని సమావేశం లేదనీ, యూట్యూబ్ చూస్తే తెలుస్తుంది జీవన్ రెడ్డి అన్నారు. అరవింద్ కోరుట్లలో పోటీ చేయొచ్చు కానీ.. నేను నిజామాబాద్ లో పోటీ చెయ్యవద్దా.. అని నిలదీశారు. జగిత్యాల నీజామాబాద్ పార్లమెంట్ నియోజక వర్గంలో ఒక భాగం..అని గుర్తు చేశారు. నాలుగు దశాబ్దాలుగా రైతు నాయకుడిగా, అన్ని వర్గాల సంక్షేమం కోసం పాటుపడుతున్నానని, రాజకీయాలకు అతీతంగా అండగా నిల్చి, నిజామాబాద్ ఎం పి గా గెలిపించాలని జీవన్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ వినయ్ కుమార్ రెడ్డి, మునిపల్లి సాయి రెడ్డి, గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హుంన్సా గ్రామంలో భాజపా నాయకుల ఇంటింటి ప్రచారం



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సాలురా మండలం హుంన్సా గ్రామంలో సోమవారం భాజపా నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించి భాజపా ఎంపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ ను భారీ మెజారిటీతో గెలిపించి మరోసారి నరేంద్ర మోదీని ప్రధానమంత్రి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాజపా నాయకులు ముద్దా ఈర్వంత్ రావు,చిల గంగారాం, మార్కాల్ మాధవరావు,చిల మాధవరావుకన్నా రామ్,కచ్చకాయల రామ్,ఉమాకాంత్ పాల్గొన్నారు.

# మే 6న నిజామాబాద్ జిల్లాకు రానున్న కేసీఆర్

**ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా పార్టీ నాయకులు**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ పార్లమెంట్ ఎంపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా భారత రాష్ట్ర సమితి పార్టీ వ్యవస్థాపకుడు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ మే 6వ తారీఖున బస్ యాత్ర ద్వారా నిజామాబాద్ కు రానున్నారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలో చేపట్టవలసిన ర్యాలీ రూట్ మ్యాప్, పలు మీటింగ్ స్థలాలు, వివిధ పార్కింగ్ స్థలాలు వాటి సాధ్యాసాధ్యాలను ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్, మాజి మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు కేఆర్ సురేష్ రెడ్డి, ఎమ్మెల్సీ ఎల్. రమణ, జెడ్పి చైర్మన్ విఠల్ రావు, మాజి ఎమ్మెల్యేలు గణేష్ గుప్తా, జిల్లా పార్టీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, మాజి నుడా చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, సుదాం రవించందర్, సత్య ప్రకాష్, సుక్జిత్ సింగ్ ఠాగూర్ పాల్గొన్నారు.

# పాత బాన్సువాడలో బిజెపి ఇంటింట ప్రచారం

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ పట్టణంలోని పాత బాన్సువాడ ప్రాంతంలో సోమవారం భారతీయ జనతా పార్టీ241 బూత్ అధ్యక్షులు తోట రఘువీర్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బిజెపి పార్టీ కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకాలను వివరిస్తూ జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి బీబీ పటేల్ కమలం గుర్తుకే ఓటు వేయాలని ప్రజలను కోరుతున్న బిజెపి కార్యకర్తలు. బిజెపి ఎన్నికల ప్రచారంలో బిజెపి నాయకులు బాన్సువాడ నియోజకవర్గం బిజెపి పార్టీ అసెంబ్లీ కన్వీనర్ గుడుగుట్ల శ్రీనివాస్ గుప్తా, తృప్తి శివప్రసాద్ గుప్తా, పాశం భాస్కర్ రెడ్డి, చిదర సాయిలు, ర్యాల మోహన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్, అశ్విన్, రాజు, వాజ్పేయి కొండని గంగారం, శంకర్ తోట, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు, పాల్గొన్నారు.



# సమ్మర్ కోచింగ్ క్యాంపు ల సంఖ్యను పెంచాలి

**డి వై ఎస్ ఓ కు వినతి పత్రం ద్వారా కోరిన శిక్షకులు**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

ప్రతి సంవత్సరం జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే వేసవి శిక్షణ శిబిరాల సంఖ్యను పెంచాలని కోరుతూ వివిధ క్రీడాంశాల శిక్షకులు జిల్లా యువజన క్రీడల అధికారి ముత్తన్నకు వినతి పత్రం అందజేశారు. గతంలో 20కి పైగా ఉండే శిక్షణ శిబిరాలు ఇప్పుడు కేవలం 10 కే పడిపోయాయని దీంతో వివిధ క్రీడాంశాలలో క్రీడాకారులు ఎంతో నష్టపోతున్నారు అన్నారు. కేవలం వేసవిలోనే శిక్షణకు అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. అంతేకాకుండా క్రీడాకారుల్లో ఆసక్తి, క్రీడలపై మక్కువ కలిగేది ఇదే సమయంలో అని వారు పేర్కొన్నారు. భావితరాలకు ఈ వేసవి శిక్షణ శిబిరాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. ఇది ఇలా ఉండగా ఇతర జిల్లాలలో 20 కి పైగా శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నారని, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చొరవతో, దాతల సహకారంతో, గ్రామాభివృద్ధి కమిటీలతో ఎన్నో క్రీడాంశాలలో వేసవి శిక్షణ శిబిరాలు కొనసాగుతున్న అన్నారు. కానీ నిజామాబాద్ జిల్లాలో మాత్రం దశాబ్దాలుగా వేళ్ళ సంఖ్య లోనే శిక్షణ శిబిరాలు జరగడం శోచనీయమన్నారు. ఆసక్తి ఉన్న శిక్షకులు ఆసక్తి ఉన్న క్రీడాకారులు ఉన్నప్పటికీ సంబంధిత శాఖ తరపున పూర్తి సహకారం ప్రోత్సాహం అందకపోవడంతో పలు క్రీడాంశాలు నిరుత్సాహం లోకి కృంగిపోతున్నాయన్నారు. ఈ విషయంలో సంబంధిత క్రీడల అధికారి, జిల్లా అధికార యంత్రాంగం చొరవ తీసుకొని వేసవి శిక్షణ శిబిరాల లో నిర్వహించే క్రీడాంశాల సంఖ్యను పెంచి క్రీడారంగా అభివృద్ధికి తోడ్పడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో శిక్షకులు గంగ మోహన్, శ్యామ్, రాజ్ కుమార్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు బిజెపి నాయకుల ఎన్నికల ప్రచారం....

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:



భారతీయ జనతా పార్టీ బాన్సువాడ నియోజకవర్గ నాయకులు శ్రీనివాస్ గార్గె ఆధ్వర్యంలో ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ కి మద్దతుగా చందూర్ మండల కేంద్రంలో ఉపాధి హామీ కూలీలను, రైతులను కలిసి కమలం పువ్వుకు ఓటు వేయాలని సోమవారం ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2014లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం రైతుల కోసం పేద ప్రజల కోసం ఎంతగానో ఆలోచనలు చేసి ప్రతి పంటకు మద్దతు ధరను పెంచుతూ ఈరోజు కింటాల్ వరి ధాన్యానికి సన్న రూ.2100, దొడ్డు వడ్లకు రూ.2200 మద్దతు ధరను పెంచడం జరిగిందని అన్నారు. అదేవిధంగా సుమారు 18 వేల రూపాయలు సబ్సిడీ ఎరువులు ఇవ్వడం జరిగిందని అన్నారు. పిఎం కిసాన్, సామాన్ నిధి పథకం ద్వారా ఏడాదికి ప్రతి రైతుకు 6000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించిన ఘనత నరేంద్ర మోడీదని అన్నారు. దేశం మరింత అభివృద్ధి జరగడానికి మూడవసారి ప్రధానిగా నరేంద్ర మోడీ ని ఎన్నుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు చందూర్ మండల అధ్యక్షులు మాడిశెట్టి విఠల్, శ్రీనివాస్,పాల్దే శ్రీనివాస్,గణేష్ సింగ్,హన్మండ్లు,సాయి చరణ్ రెడ్డి, ఎక్స్ ఎంపిటిసి డాకయ్య,శ్రీనివాస్,లింబా రెడ్డి,ముత్యాల సాయిబాబా,రాజాసింగ్,చీకట్ల రాజు, విశాల్, తోపాటు అభిమానులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ ఆన్లైన్ మోడల్ ఎంసెట్ పరీక్ష విజయవంతం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నగర కేంద్రంలో గల నిషిత డిగ్రీ కళాశాలలో మోడల్ ఎంసెట్ పరీక్షను నిర్వహించారు. ఈ కార్యక్రమం సందర్భంగా మోడల్ ఎంసెట్ ప్రశ్నాపత్రాలను నిషిత డిగ్రీ కళాశాలల చైర్మన్ రాజు, డాక్టర్ సూరి చేతుల మీదుగా ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులందరూ భయాన్ని వదిలి, ప్రశాంతత వాతావరణంలో పరీక్షలు రాసి ఉత్తమ మార్కులు సాధించాలని అన్నారు. అలాగే విద్యార్థుల్ని ఎప్పటికప్పుడు చైతన్య పరుస్తూ, వారిలోనే సృజనాత్మకతను వెలికి తీసే రకంగా ప్రతిభా పరీక్షలు నిర్వహిస్తున్న ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘానికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పోషమైన మహేష్, రాచకొండ విగ్నేష్ మాట్లాడుతూ భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ గత 19 సంవత్సరాల నుంచి ఇంటర్మీడియట్ పూర్తి అయిన విద్యార్థులకు మోడల్ ఎంసెట్ పరీక్షను నిర్వహిస్తూ వారిలో ఉన్న భయాన్ని పోగొట్టి, సృజనాత్మకతను వెలికి తీస్తున్నామని అన్నారు. అలాగే ఈ మోడల్ ఎంసెట్ ఐఐటి చుక్కా రామయ్య ఆధ్వర్యంలో రూపొందించబడుతుందని అన్నారు. ఈ సంవత్సరం నిర్వహించిన మోడల్ ఎంసెట్ పరీక్షలో 200 మంది విద్యార్థులకు పాల్గొన్నారని తెలియజేశారు. అదేవిధంగా ఎస్ఎఫ్ఐ విద్యారంగ సమస్యల పరిష్కారం కొరకు పోరాటాలు నిర్వహిస్తూ, విద్యార్థుల్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేయడం కోసం ఇలాంటి అనేక కార్యక్రమాలు చేపడుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. అలాగే విద్యార్థులందరూ రానున్న పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి, ఉన్నత స్థానాలకు ఎదిగేరకంగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి దీపిక, నగర అధ్యక్షులు గణేష్, నగర సహాయ కార్యదర్శి ఆజాద్, నగర కమిటీ సభ్యులు సంతోష్, అజయ్ నగర నాయకులు సూర్య పాల్, లక్ష్మీపతి, వినోద్, ఇంద్రజిత్, శివ, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# రక్తదాన శిబిరానికి విశేష స్పందన....




టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

ఏ ఎస్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ మొహరిల్ శ్రీనివాస్ రావు పుట్టినరోజు పురస్కరించుకొని సోమవారం ఏ ఎస్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బ్లడ్ బ్యాంక్ సెంటర్ నందు రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఏ ఎస్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ మోహరిల్ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ ఈ వేసవి కాలంలో ఎండ తీవ్రతను లెక్క చేయకుండా వివిధ మండలాల నుండి ఏ ఎస్ ఆర్ ఫౌండేషన్ సభ్యులు వచ్చి రక్తదానం చేయడం అభినందనీయమని, మాత శిశు సంక్షేమ ఆసుపత్రిలో ఉన్న గర్భిణీ స్త్రీలకు రక్తం ఇప్పుడు అత్యంత అవసరమని ,ప్రతి ఒక్కరు కూడా రక్తదానం చేసినట్లయితే రెండు ప్రాణాలనుకాపాడినవారవుతారని,రక్తదానం చేసి ప్రాణధాతలు అవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్ ప్రసాద్, ఏ ఎస్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అయ్యాల సంతోష్, ఏ ఎస్ ఆర్ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు బంగారు రవి,వాసరి సతీష్,అజీమ్,తుల శ్రీనివాస్,గటాడి సాయికుమార్,సంధుల సంజీవ్,బొప్పని శ్రీనివాస్,కల్లేటి సాయిలు,గజనంద్ గౌడ్,సాయి ప్రసాద్,రందస్ గౌడ్,అంజు,గోపాల్,శ్రీధర్ గౌడ్,మహేష్, తదితరులు, పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లో చేరిన పలువురు బీ ఆర్ఎస్ నాయకులు



టైమ్స్ అఫ్ వార్త-భిక్కనూర్

బిక్కనూరు మండలం కాచాపూర్ గ్రామానికి చెందిన పలువురు బీ ఆర్ఎస్ పార్టీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న గ్యారంటీ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థులు సురేష్ షెట్కర్ గెలుపు కోసం కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఇంద్రకరణ్ రెడ్డి, ఎంపీపీ గాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమ్ రెడ్డి, మాజీ ఎంపీపీ బైండ్ల సుదర్శన్, సొసైటీ చైర్మన్ కృష్ణ గౌడ్, సీనియర్ నాయకుడు బైండ్ల దశరథం, కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ఇంటింటికి ప్రచారం నిర్వహించిన కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్....

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ డివిజన్ పరిధిలోని జుక్కల్ మండల కేంద్రంలో గుండూర్తండా,గుండూర్,మైభపూర్, దోస్పల్లి, బంగర్పల్లి గ్రామాల లో ఉపాధి హామీ కూలీలకు జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి సురేష్ షట్కర్ కు మద్దతుగా రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ సోమవారం గడపగడపకు వెళ్లి సాయంత్రం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని, ఆగస్టు 15 లోపు రైతులకు ఏక కాలంలో రెండు లక్షల రుణ మాఫీని చేస్తుందన్నారు. ఈ కార్య క్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అసు పత్వార్ వినోద్, మండల అధ్యక్షుడు సంజు పటేల్, సర్పంచ్ దేవదాస్, షేత్క మారుతి, గణేష్ పటేల్, ప్రకేష్ పటేల్, కంటల్ ఎంపిటిసి దత్తు, విఠల్, మారుతి జ్ఞానేశ్వర్, మధు, రాజు, దశరథ్, , పాల్గొన్నారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
30-04-2024


## చాతుర్ వర్ణ వ్యవస్థ పాలనను అడ్డుకుందాం..

# సిపిఎం అభ్యర్థిని గెలిపిద్దాం..

**బీసీల కుల గణనను వ్యతిరేకిస్తున్న బిజెపిని తిరస్కరిద్దాము.**

**సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు**

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం




రాజ్యాంగాన్ని మార్చాలని, చతుర్ వర్ణ వ్యవస్థ పాలనను తీసుకరావాలని చూస్తున్న బిజెపి పార్టీని మోడీ విధానాలను తిరస్కరిద్దామని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సోమవారం స్థానిక సుందరయ్య భవన్, భువనగిరిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ, మోడీ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నికరంగా పోరాడేది కమ్యూనిస్టు పార్టీ లేనని తెలిపారు. భువనగిరిలో సిపిఎం సుత్తే కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి అభ్యర్థి ఎండి జహంగీర్ గెలిపించాలని కోరారు. ఈ దేశంలో మోడీ తప్పుడు విధానాలతో పరిపాలన సాగిస్తున్నారని తెలిపారు. 400 సీట్లు అంటూ మైండ్ గేమ్ ఆడిన ఈ దేశంలో మోడీ కాలం చెల్లని పరిస్థితులు దాపురించాయన్నారు. దేశానికి ప్రమాదకరమైన విధానాలు అవలంబిస్తున్న మోడీ రాజ్యాంగాన్ని, కుట్రలు చేస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం రాజ్యాంగాన్ని కాపాడే కర్తవ్యం దేశ ప్రజల ముందు ఉందన్నారు. భువనగిరి పార్లమెంటు పరిధిలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గలలో కమ్యూనిస్టులు పలుమార్లు గెలిచి ఈ ప్రాంత అభివృద్ధికి, ప్రజలకు సేవలు చేశారన్నారు. మొదటి పార్లమెంట్ ఎన్నికలలో దేశ ప్రధాని జవహర్లాల్ నెహ్రూ కంటే స్థానికంగా కమ్యూనిస్టు పార్టీపై నిలబడ్డ రావి నారాయణరెడ్డి కి అత్యధిక ఓట్లు సాధించారని తెలిపారు. తెలంగాణ సాయుధ విప్లవ రైతాంగ పోరాటం ఈ ప్రాంతంలోనే ప్రారంభమైందని గుర్తు చేశారు. రావి నారాయణరెడ్డి ఆరుట్ల కమలాదేవి ఆరుట్ల రామచంద్రారెడ్డి చాకలి ఐలమ్మ పుట్టిన నేలయని తెలిపారు. విసునూరు దేశముఖ్ లమీద, దొరల మీద పోరాటం చేసి విముక్తి పోరాటాలలో విజయం సాధించిన ప్రాంతం అన్నారు. పదవీకాంక్షపరుల ను ఓడించి ప్రజాసేవకు అంకితమైన ఎండి జహంగీర్ ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేరాలంటే, రానున్న కాలంలో మరిన్ని సమరశీల పోరాటాలు నిర్వహించాలం టే కమ్యూనిస్టుల బలం పెరగాలన్నారు. సిపిఎం కు ఓటు వేయడం ద్వారానే సాధ్యమవుతుందని తెలిపారు .ఓటు చాలా విలువైనదని ప్రజల యొక్క జీవన పరిస్థితులను మార్చే ఓటు ను ప్రలోభాలకు తాకట్టు పెట్టవద్దన్నారు. మతోన్మాద బీజేపీ ఓటమి ప్రధాన లక్ష్యంగా భువనగిరిలో సిపిఎం ను గెలిపించాలన్నారు. మేధావులు ప్రజాతంత్ర వాదులు వామపక్షవాదులు సిపిఎం ఎండి.జహంగీర్ అభ్యర్థిత్వాన్ని బలపరిచి ఓట్లు వేయించే విధంగా కృషి చేయాలన్నారు. మిగిలిన స్థానాల్లో ఇండియా బ్లాక్ లో భాగస్వామ్యం అయిన కాంగ్రెస్ ను గెలిపించాల్సిందిగా కోరారు. భువనగిరిలో పోటీ నుండి సిపిఎం ఉపసంహరించుకు ఒదని సోషల్ మీడియాలో వచ్చిన వార్తలన్నీ అవాస్తవాలని తెలిపారు . సిపిఎం ఎన్నికల సందర్భంగా బిజెపి వైఫల్యాలను క్షేత్రస్థాయికి తీసుకువెళ్లామన్నారు. ఓటర్లు ప్రజలు సిపిఎం ప్రచారాన్ని ఆదరించి స్వాగతం పలుకుతున్నారని తెలిపారు.ఈ విలేకరుల సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు జె. వెంకటేష్, కొండ మడుగు నర్సింహ,బట్టుపల్లి అనురాధ,రాష్ట్ర నాయకు రాలు ఆశాలత, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు, జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ పాల్గొన్నారు.

## హిందువుల ఆస్తులను ముస్లింలకు దొచిపెట్టాలని చూస్తున్న కాంగ్రెస్

**అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే హిందువుల ఆస్తులన్నిటిని ముస్లింలకు పంచిపెట్టే కుట్ర చేస్తుందని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్బాద్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. నగరం లో భారతీయ జనతా పార్టీ మహాజన్ సంపర్క్ అభియాన్ లో భాగంగా 40వ డివిజన్ గౌతమ్ నగర్ లో మాయవార్ సాయిరాం ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు.ఇందులో భాగంగా బిజెపి నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి కేంద్రప్రభుత్వ సంక్షేమ పథకాలను కరపత్రాల రూపంలో వారికీ వివరిస్తూ పార్లమెంట్ ఎన్నికల్లో మోదీగారి నాయకత్వంలో బిజెపికీ ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు.అనంతరం ధన్పాల్ మాట్లాడుతు కాంగ్రెస్ వందరోజుల్లో అమలు చేస్తానన్నా 6 గ్యారంటీలు అమలు చేయకుండా మోసం చేసింది కాబట్టి ప్రజల్లోకి వెళ్ళడానికి మొఖం లేక ప్రజలు తిరగబడతారు అని ప్రజల దృష్టి మరల్చడానికి బిజెపి రిజర్వేషన్లు రద్దు చేస్తదని దుష్ప్రచారం చేస్తుందని ఆయన అన్నారు.ఈ ఇటలీ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే హిందువు ఆస్తులను ముస్లింలకు దొచిపెట్టాలని చూస్తుందని అన్నారు.బలహీనవర్గాల పైన కాంగ్రెస్ నాయకులు కపట ప్రేమ చూపిస్తున్నారాని, ఆనాడు బడుగు బలహీన వర్గాల నాయకులు భారత రాజ్యాంగ పితామహుడు అంబేద్కర్ ను ఓడగొట్టిందే కాంగ్రెస్ అని, బిజెపి కేంద్రంలో అధికారంలోకి రాగానే ముస్లిం రిజర్వేషన్ రద్దు చేసి ఎస్సి,ఎస్టీ, బీసి వర్గాలకు రిజర్వేషన్ పెంచుతాం అన్నారు. మతాల మధ్య, మనుషుల మధ్య రిజర్వేషన్ల రద్దు అనే చిచ్చు పెట్టలని కాంగ్రెస్ చూస్తుందని మండిపడ్డారు. దేశాన్ని విచ్చిన్నం చేయడమే కాంగ్రెస్ ఎజెండా అని,కార్మికులు, కర్షకులు, మేధావులు, దేశప్రజలందరు మోదీ వైపు, బిజెపితో ఉన్నారని, ఖచ్చితంగా 400 సీట్లు సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. అందులో తెలంగాణ నుంచి 10 పైగ స్థానాలను నరేంద్రమోధీకి బహుమతిగా ఇస్తామని ధీమా వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో మాయావర్ రాజు, అనిల్, సంజీవ్, రమేష్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నారాయణపురం మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు



టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

నారాయణపురం మండల కేంద్రంలో గ్రామ శాఖ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా గత కొన్ని రోజులుగా జరుగుతున్న వలసల గురించి తీవ్రంగా ఖండించడం జరిగింది.బిఆర్ఎస్ లో ఉన్నత పదవులు పొంది ప్రభుత్వ మారి 4 నెలల కాకముందుకే వేరే పార్టీలో చేరడం అనేది సిగ్గుచేటు, ఈ విధమైన అవకాశవాదులు అనేవాళ్ళు ఏ పార్టీలో ఉన్నా వాళ్ల పరిస్థితి అంతే వాళ్ల సొంత లాభాల కోసం పార్టీ మార్పు చేసుకున్నారు తప్ప వారి వల్ల బిఆర్ఎస్ పార్టీకి జరిగే నష్టం ఏమీ లేదు అని విమర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు లారీ బిక్షం, కార్యదర్శి ఎడ్ల సత్తయ్య, కొండూరు ముత్యాలు, సింగల్ విండో డైరెక్టర్ బొడ్డుపల్లి గాలయ్య, జక్కిడి యాది రెడ్డి, రాసాల వెంకటేష్, సోమనబోయిన చంద్రశేఖర్, ఉప్పల ఆంజనేయులు, బాకరం నాగరాజు, చిలువేరు జంగయ్య, వెంకటేష్, చింతకింది ఉష, పాలకుర్ల స్వామి,వడ్డేపల్లి రాములు,జానీ, గవ్వల సందీప్, వాజిద్ మరియు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాకతీయ యూనిర్సిటీలో ఫాసిస్టు మూకలు జరిపిన దాడిని ఖండించండి

**సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నగర కార్యదర్శి సుధాకర్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




కాకతీయ యూనివర్సిటీలో 'లౌకిక విలువలు - సాహిత్యం' అనే అంశంపై నిర్వహిస్తున్న సదస్సుపై నిన్న ఫాసిస్టు మూకలు చేసిన దాడిని ఖండిస్తూ సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) నగర కమిటీ ఆధ్వర్యంలో శ్రామిక భవన్, కోటగల్లీలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ నగర కార్యదర్శి ఎం. సుధాకర్ మాట్లాడుతూ ప్రశాంతంగా జరుగుతున్న సదస్సులో చొరబడి ఫాసిస్టు మూక అల్లరి సృష్టించడాన్ని, ప్రముఖ కవులు డాక్టర్ పసునూరి రవీందర్, మెర్సీ మార్గరెట్, నరేష్ కుమార్ సూఫీ, అన్వర్, భూపతి వెంకటేశ్వర్లు, బిళ్ళ మహేందర్ తదితరుల మీద దాడి చేసి గాయపర్చడాన్ని సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నదన్నారు. దేశంలో లౌకిక ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవాలనే లక్ష్యంతో, రాజ్యాంగ స్ఫూర్తితో సాహిత్య సదస్సు జరుపుతుంటే ఫాసిస్టు మూక దాడికి పాల్పడటం అత్యంత దారుణం అన్నారు. ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా భావ ప్రకటనా స్వేచ్ఛ మీద దాడి చేయడమేనని అన్నారు. ప్రగతిశీల, ప్రజాస్వామిక, విప్లవ ఉద్యమాలకు కేంద్రమైన వరంగల్ గడ్డమీద ఏబీవీపి, ఆరెస్సెస్, సంఘ్ పరివార్ గూండాల దాడి ప్రజాస్వామ్యానికి పొంచి వున్న ప్రమాదాన్ని స్పష్టం చేస్తున్నదన్నారు. మతం మత్తులో సంఘ్ పరివార్ శక్తులు ప్రజాస్వామ్యం పై చేసిన దాడిని నిరసిస్తూ ఘటనకు కారకులైన వారిని అరెస్టుచేసి, కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. దేశంలో పేట్రెగిపోతున్న ఫాసిస్టు శక్తులను, తిరోగమన వాదులను ఈ పార్లమెంటు ఎన్నికలలో ఓడించాలని, లౌకిక ప్రజాస్వామిక విలువలను కాపాడుకోవాలని సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ పిలుపునిస్తున్నదన్నారు.ఈ విలేకరుల సమావేశంలో పీఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కే. సంధ్యారాణి పి.డి.ఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి కే. గణేష్, పీవైఎల్ నాయకులు మారుతి, ఐఎఫ్టియు నాయకులు విటల్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ సభను విజయవంతం చేయాలి

**భాజపా బాన్సువాడ నియోజకవర్గ కన్వీనర్ గుడిగుట్ల శ్రీనివాస్ గుప్తా...**



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా అల్లాదుర్గ విశాల జన సభకు వస్తున్న ప్రధాన నరేంద్ర మోడీ సభకు బిజెపి పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బాన్సువాడ నియోజకవర్గం బిజెపి కన్వీనర్ గుడుగుట్ల శ్రీనివాస్ గుప్తా సోమవారం ఒక ప్రకటన పేర్కొన్నారు. అల్లా దుర్గా వద్ద బిజెపి పార్టీ అభ్యర్థి బీబీ పాటిల్ విజయసంకితం కొరకు అల్లాదుర్గ విశాల జనసభ కేంద్ర క్రితం కావాలని ఆయన కోరారు.జహీరాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్ లోని నియోజకవర్గాలు కామారెడ్డి,ఎల్లారెడ్డి, బాన్సువాడ, జుక్కల్, అందోల్, నారాయణఖేడ్, జహీరాబాద్, నియోజకవర్గం ప్రజలు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు నరేంద్ర మోడీ సభకు స్వచ్ఛందంగా భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు. ప్రధాని మోడీ సూచించే సూచనలు, సలహాలను, పాటించి బీబీ పాటిల్ విజయంలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు. జహీరాబాద్ పార్లమెంట్ నుండి బీబీ పార్టీలను అఖండమైన మెజార్టీతో గెలిపించి ప్రధాని నరేంద్ర మోడీకి బహుమతిగా పంపాలని కోరారు.

## కాంగ్రెస్ తోనే అన్ని వర్గాల ప్రజలకు మేలు

**ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారెంటీలు అమలు**

**ఆగస్టు 15 లోపు రైతులకు రుణమాఫీ**

**చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి**

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



కాంగ్రెస్ పార్టీ తోనే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. ఎంపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం జిల్లాలోని చెన్నూరు మండలంలోని దుగ్నెపల్లి, సుందరశాల, నర్సక్క పేట, ముత్కరావు పల్లె,పొక్కుర్, కొమ్మెర తదితర గ్రామాలలో సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సుందరశాల గ్రామంలో పలువురు బిఆర్ఎస్, బిజెపి నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరగా, వారికి ఆయన పార్టీ కండువాలు కప్పి, సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కాకా వెంకటస్వామి కుటుంబం కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు. ఎంపీలందరినీ ఏక తాటి పైకి తీసుకువచ్చి ప్రత్యేక రాష్ట్ర ఆవశ్యకతను సోనియాగాంధీకి వివరించానని తెలిపారు. తనకు మంత్రి పదవి తీసుకోవాలని కోరినప్పటికీ, ప్రత్యేక రాష్ట్రం కొరకు మంత్రి పదవిని సైతం కాదన్నానని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన నాలుగు నెలల్లోనే ఆరు గ్యారంటీలు అమలు చేసిందన్నారు. కౌలు రైతులకు రైతులకు 10వేల రూపాయల ఆర్థిక సహాయం త్వరలోనే అందిస్తామని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ బ్యాక్ వాటర్ బాధితులను ఆదుకుంటామని, కరకట్టల నిర్మాణం, సమస్య పరిష్కారం కొరకు ఇదివరకే ఇంజనీర్లను సంప్రదించామని, త్వరలోనే సమస్య పరిష్కారం స్తామని మారో మారు స్పష్టం చేశారు. ఆగస్టు 15 లోపు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని గుర్తు చేశారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే రాహుల్ గాంధీ మహిళలకు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఢిల్లీలో రైతులు ఆందోళన చేస్తే కనీసం మద్దతు ధరకు హామీ ఇచ్చిన బిజెపి ప్రభుత్వం, తన ఎన్నికల మేనిఫెస్టో ఈ అంశం ప్రస్తావన పెట్టలేదంటే రైతులపై వారి కున్న చిత్తశుద్ధి అవగతం అవుతుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కురుమ సంఘం ఆధ్వర్యంలో బీరప్ప స్వామి కళ్యాణ మహోత్సవం



టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

సంస్థాన్ నారాయణపురం మునుగోడు మండలం కోరటికల్ గ్రామంలో కురుమ సంఘ ఆధ్వర్యంలో నిర్వహించిన బీరప్ప స్వామి కామరాతి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యామ్ కురుమ,బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గణం నరసింహ కురుమ.ఈ సందర్భంగా ఆ గ్రామ కురుమ సంఘం నాయకులు పెద్ద కురుమ,మందుల సాయిలు కురుమ,కొరటికల్ గ్రామ సర్పంచ్ వల్లూరు పద్మ లింగయ్య కురుమ, మందుల సత్యం కురుమ,ఆహ్వానం పలికి కనకాల శ్యాం కురుమ,గణం నరసింహ కురుమ ను సన్మానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా కనకాల శ్యామ్ మాట్లాడుతూ కళ్యాణ మహోత్సవ నిర్మించిన నిర్వాహకులకు ధన్యవాదాలు తెలియజేస్తూ అందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని భగవంతుని వేడుకుంటున్నాను. అదే విధంగా ఈ సంవత్సరం మంచి వర్షాలతో పాడిపంటలతో రాష్ట్ర ప్రజలంతా మంచి అభివృద్ధిలో రావాలని బిరప్ప దేవుని వేడుకుంటున్నట్టుగా కనకాల శ్యామ్ కురుమ అన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన ప్రజల మనిషి రాజన్న



టైమ్స్ ఆఫ్ వార్త - చౌటుప్పల్

చౌటుప్పల పట్టణ కేంద్రంలోని రెండో(02) వార్డు తాళ్ళసింగారంలో ఉండేటువంటి మండారి నాగేష్ గారికి గౌరవ ముఖ్య మంత్రివర్యులు సహాయ నిధి కింద 60,వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ గౌరవ శ్రీ వెన్ రెడ్డి రాజు గారి చేతుల మీదగా అందజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనా రెడ్డి, టౌన్ అధ్యక్షుడు సుర్వి నరసింహా గౌడ్, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, బొబ్బిల్ల మురళీ, ఆవుల యేసు, ఊధరి యాదయ్య, %వీస% యేజాస్ పాల్గొన్నారు

## తిరుమల శ్రీవారి సేవలో తరిస్తున్న సింగరేణియులు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



సింగరేణిలో విధులు నిర్వహిస్తునే పలువురు ఉద్యోగులు అవకాశం లభించినప్పుడల్లా తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి సేవలో తరిస్తూ,తమ భక్తి ప్రపత్తులను చాటుతున్నారు. ఇటీవల తిరుమల శ్రీవారి సేవలో పలువురు సింగరేణి ఉద్యోగులు సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు. సింగరేణిలో ఏరియా జిఎం పిఏ గా విధులు నిర్వహిస్తున్న ప్రసాద్ కుమార్, పోలు గీత సంపత్, దొమ్మెటి వందన విజయ్ టీం లీడర్ల సారథ్యంలో 2018 నుండి శ్రీవారి సేవలో తరిస్తూ, తోటి ఉద్యోగుల సైతం శ్రీవారి సేవలో తరించేల చేస్తున్నారు. తిరుమలలో సేవా కార్యక్రమాలలో భాగంగా దైవ దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా, సహాయాన్ని అందిస్తూ,సేవా గుణాన్ని, భక్తి ప్రపత్తులను చాటుతున్నారు.శ్రీవారి సేవా కార్యక్రమాలలో పాల్గొన్న వారిలో డిప్యూటీ సూపరింటెండెంట్ అడిచర్ల పద్మ ప్రకాష్, అడిషనల్ సూపరింటెండెంట్ సత్యప్రసాద్,వెల్డి ప్రభాకర్,దూడల శ్రీనివాస్,సీనియర్ స్టాఫ్ నర్స్ శివ పార్వతమ్మ,ఉదారి చంద్రమోహన్ గౌడ్,గోలి కుమార్,నరేష్, మిట్టపల్లి శ్రీనివాస్,మోరే పద్మ,శంకరయ్య కలరు




జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

మంగళవారం,
30-04-2024




# కెపిహెచ్బి లో కాంగ్రెస్ పార్టీ గడపగడపకు ప్రచారం

**అభ్యర్థి గెలుపుకు శ్రీకారం...బండి రమేష్**

**ప్రచారంలో దూసుకుపోతున్న కేపిహెచ్బి డివిజన్ కాంగ్రెస్ నాయకులు...**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్పల్లి నియోజకవర్గం కెపిహెచ్బి డివిజన్ 114 లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొప్పిశెట్టి దినేష్ కుమార్, కంటెస్టెడ్ కార్పొరేటర్ గంధం రాజులి ఆధ్వర్యంలో టిపిసిసి సెక్రెటరీ, కెపిహెచ్బి డివిజన్(114) ఇంచార్జ్ గాలి బాలాజీ పర్యవేక్షణలో రమ్య గ్రౌండ్ వద్ద నుంచి ఎల్ఐజి మరియు ఎమ్ఐజి ప్లాట్స్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాలు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, కార్యకర్తలు భారీ స్థాయిలో పాదయాత్ర నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్య అతిథులుగా పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు ఉత్సాహంతో గడపగడపకు తిరిగి మహిళలకు బొట్లు పెట్టి మల్కాజ్గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన పట్నం సునీత మహేందర్ రెడ్డి కి ఓటు వేయాలని కోరారు.అనంతరం కాంగ్రెస్ పార్టీకి ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి భారీగా చేరికలు జరిగాయి యువ నాయకులు రాజేష్, సుబ్బు వారి మిత్ర బృందం సుమారు 50 మంది యువకులు కొప్పిశెట్టి దినేష్ కుమార్లి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.కంటెస్టెడ్ కార్పొరేటర్ గంధం రాజు ఆధ్వర్యంలో గంధం బాలకృష్ణలి తన మిత్ర బృందంతో సుమారు 50 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన వారంతా కాంగ్రెస్ కుటుంబ సభ్యులే అని బండి రమేష్ కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, డివిజన్ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్, డివిజన్ మహిళా అధ్యక్షురాలు రజిత, వనజ, సంధ్య, గంధం మల్లీ, పిఆర్ నాయుడు, సోనీ, సరోజ, దుర్గా, 114 డివిజన్ కాంగ్రెస్ కమిటీ పాల్గొనడం జరిగింది...

## సమాజాన్ని మేలుకొలిపేలా ప్రదర్శనలు చేయాలి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

కళాకారులు తమ వంతు బాధ్యతగా సమాజాన్ని మేలుకొలిపే విధంగా కళలను ప్రదర్శించాలని జిల్లా నృత్య కళా సమైక్య జిల్లా అధ్యక్షుడు రాకం సంతోష్, రాష్ట్ర జానపద కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి హనుమండ్ల మధు, సీనియర్ కొరియోగ్రాఫర్ ఉప్పులేటి నరేష్ లు పిలుపునిచ్చారు. అంతర్జాతీయ నృత్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా నృత్య కళా సమాఖ్య ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు.ముందుగా కేక్ కట్ చేసి,మిఠాయిలు పంచిపెట్టి సంబరాలు నిర్వహించారు.అనంతరం రాకం సంతోష్,హనుమండ్ల మధు,ఉప్పులేటి నరేష్ లు మాట్లాడుతూ,ఆధునిక బ్యాలెట్ సృష్టికర్త జీన్ జార్జ్ నొవెర్రే జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం ఏప్రిల్ 29న అంతర్జాతీయ నృత్య దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా ఉన్న కళాకారులు ఘనంగా నిర్వహించుకుంటారని వివరించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కొరియోగ్రాఫర్లు రామగిరి అర్జున్,అడ్డూరి లక్ష్మణ్,రిధం సది,పందిన మనోహర్,రమేష్, అశ్విని, ఉడుత సాగర్,ప్రేమ్,స్టాలిన్,తిరుపతి,విజయ్,సాయి,ప్రశాంత్,కళ్యాణ్,రాజు పాల్గొన్నారు.

## బిజెపికి పట్టం కట్టండి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో మూడో సారి నరేంద్ర మోడీ ప్రధాని మంత్రి అయ్యేలా ప్రజలందరూ బిజెపి కి పట్టం కట్టాలని బిజెపి పార్టీ సీనియర్ నాయకుడు రాంటెంకి దుర్గరాజు కోరారు. బిజెపి ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని బురదగూడెం, శాంతినగర్ లో ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి పార్లమెంట్ బిజెపి ఎంపీ అభ్యర్థి గోమాసె శ్రీనివాస్ కమలం గుర్తుకు ఓటు వేసి, అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలింగ్ బూత్ అధ్యక్షుడు దుర్గం సందీప్ కుమార్, మహిళా నాయకురాలు కొత్తపెల్లి రమ్య, మయూరి, నాయకులు లక్ష్మణ్, రాంటెంకి ప్రకాష్, బండారి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## నాగయ్య కుటుంబాన్ని పరామర్శించిన కార్పొరేషన్ చైర్మన్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, రాష్ట్ర ఆప్కో మాజీ చైర్మన్, బెల్లంపల్లి వాస్తవ్యుడు తాటిపాముల నాగయ్య ఇటీవల మృతిచెందగా, సోమవారం బెల్లంపల్లి పట్టణంలోని ఆయన నివాసంలో బాల్కొండ మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత మైనింగ్, మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ప్రవంతి అనిల్ నాగయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా నాగయ్య చిత్రపటానికి పూలమాలు వేసి, ఘనంగా నివాళులు అర్పించి,ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు కడారి జీవన్ కుమార్, వడ్నాల శ్రీనివాస్, సోత్కు సుదర్శన్, కొండగొర్ల వేదప్రకాష్, గోపతి రాజయ్య, దీకొండ రాజలింగు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పెద్దపల్లి ఎంపీగా బిఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ను గెలిపించండి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపెల్లి ఎంపీగా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని బిఆర్ఎస్ నాయకులు కోరారు. ఆదివారం పట్టణంలోని మార్కెట్ ప్రాంతంలోని దుకాణ సముదాయాలు, పట్టణంలోని పలు కాలనీలలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు జె రవీందర్, మేడిపల్లి సంపత్, మద్ది శంకర్, మేడిపల్లి మల్లేష్, మొగరం శ్రీనివాస్, కనకం రవీందర్, బిర్లా సదానందం, లక్ష్మణ్, రాంచందర్, సీపెల్లి సాగర్, తొగరి లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుడు సతీష్ కు రావలసిన ఏడు సంవత్సరాల గ్రాడ్యుయేట్ ఇప్పించిన

**-బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్...**

**రవి సింగ్ కు కృతజ్ఞతలు తెలియజేసిన కార్మికుడు సతీష్..**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కుత్బుల్లాపూర్ గాంధీనగర్ ఇండస్ట్రీ ఏరియాలో "శ్రీ సెవియర్ సోలార్ ప్రైవేట్ లిమిటెడ్" కంపెనీలో సతీష్ అనే కార్మికుడు గత ఏడు సంవత్సరాల నుంచి పనిచేసేవారు, కొన్ని అనివార్య కారణాలవల్ల కంపెనీ మానేయడం జరిగింది... సతీష్ అనే కార్మికుడికి రావాల్సిన గ్రాడ్యుయేట్ ఇవ్వకపోవడంతో పలుమార్లు కంపెనీ యజమాన్యాన్ని అడిగి విసుగు చెందిన కార్మికుడు తనకు తెలిసిన వారి ద్వారా బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ గురించి తెలుసుకొని తన ఆఫీస్ వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు..వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవిసింగ్ హుటాహుటిన కంపెనీ వద్దకు బయలుదేరి కంపెనీ యజమాన్యంతో పలుమార్లు చర్చించి కార్మికుడికి రావలసిన ఏడు సంవత్సరాల గ్రాడ్యుయేట్ ఇప్పించారు. కార్మికుడు సతీష్ మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు..ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, ప్రేమ్, తదితరులు పాల్గొన్నారు....

## బిజెపిలో చేరిన మాజీ ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ మాజీ ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత సోమవారం బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, కేంద్రమంత్రి మురుగన్ సమక్షంలో సోమవారం బిజెపి పార్టీలో చేరారు. ఆయనకి కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, మురుగన్ లు పార్టీ కండువా కప్పి,పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో బిజెపి మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్, పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడు సునీల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కాగా వెంకటేష్ నేత 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా చెన్నూరు నియోజకవర్గం నుండి పోటీ చేసి, అప్పటి బిఆర్ఎస్ అభ్యర్థి బాల్క సుమన్ చేతిలో ఓటమి పాలయ్యారు. అనంతరం జరిగిన పరిణామాల్లో ఆయన బిఆర్ఎస్ చేరి, పెద్దపల్లి ఎంపీగా విజయం సాధించారు. బిఆర్ఎస్ లోనే కొనసాగిన వెంకటేష్ నేత ఇటీవల తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరారు. దీంతో పెద్దపల్లి ఎంపీ అభ్యర్థిగా బోర్లకుంట వెంకటేష్ నేత బరిలో ఉంటారనే ప్రచారం నియోజకవర్గంలో జోరుగా సాగింది. కానీ కాంగ్రెస్ అధిష్టానం ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి తనయుడు గడ్డం వంశీకృష్ణ కు పెద్దపల్లి స్థానం కేటాయించింది. అప్పటినుండి వెంకటేష్ నేత బిజెపిలో చేరుతారనే ప్రచారం జోరుగా సాగింది. ఈ నేపథ్యంలో సోమవారం ఆయన కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, మురుగన్ ల ఆధ్వర్యంలో బీజేపీలో చేరారు.

## మోడీ పాలనలో దేశం ప్రశాంతం

**యం పి అభ్యర్థి శానం పూడి**

టైమ్స్ ఆఫ్ వార్త మోతె



కోదాడ మోతె మోడీ పాలనలో దేశం ప్రశాంతంగా ఉన్నదని యం పి అభ్యర్థి శాణం పూడి సైది రెడ్డి అన్నారు సోమవారం మండల పరిధిలోని రాఘవ పురం స్టేజి వద్ద బి జె పీ ప్రచార ర్యా లి లో మాట్లాడుతూ మళ్ళీ దేశం లో మోడీ ప్రభుత్వం వస్తే నిరుద్యోగులకు ఉద్యోగాలు ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు నన్ను గెలిపిస్తే మోతె మండలాన్ని సస్యశ్యామలం చేస్తామన్నారు అభివృద్ధి లో మోతె మండలాన్ని పరుగులు పెట్టిస్తన్నని చెప్పారు మండల కన్వీనర్ వంగవీటి శ్రీనివాస్ రావు కిషాన్ మోర్చ అధ్యక్షులు కొత్త ధర్మారెడ్డి మండల అధ్యక్షులు బానోత్ శ్రీను నాయక్ కొడిష వెంకన్న పెరుగు మధు సైదా సత్యనారాయణ సైదులు పాల్గొన్నారు..

# ముగిసిన నామినేషన్ల ఉపసంహరణ

**నామినేషన్ వేసిన ముగ్గురు అభ్యర్థులు ఉపసంహరణ**

**ఉపసంహరించుకున్న వారిలో ముత్యం రఘు, పోతు నాగార్జున్, పోతు రవి**

**నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గం బరిలో 29 మంది అభ్యర్థులు**

**రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడి**

**ఈ.సీ మార్గదర్శకాలను అనుసరిస్తూ అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్







పార్లమెంటు ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల ఉపసంహరణ గడువు సోమవారం నాటితో ముగియగా, నిజామాబాద్ లోక్ సభ నియోజకవర్గ స్థానం నుంచి నామినేషన్లు దాఖలు చేసిన వారిలో ముగ్గురు అభ్యర్థులు నామినేషన్లను ఉపసంహరించుకున్నారని రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. మొత్తం 42 మంది అభ్యర్థులు నామినేషన్లు వేయగా, స్క్రూటినీ సందర్భంగా 10 నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయని గుర్తు చేశారు. మిగతా 32 మంది అభ్యర్థులలో ముగ్గురు తమ నామినేషన్లను ఉపసంహరిం చుకోగా, ఎన్నికల బరిలో 29 మంది అభ్యర్థులు మిగిలారని వివరించారు. స్వతంత్ర అభ్యర్థులు ముత్యం రఘు, పోతు నాగార్జున్, పోతు రవి తమ నామినేషన్లను వాపస్ తీసుకు న్నారని తెలిపారు. దీంతో ప్రస్తుతం నిజామాబాద్ పార్లమెంటు స్థానం నుంచి పోటీలో అరవింద్ ధర్మపురి (బీజేపీ), బాజిరెడ్డి గోవర్ధన్ (బీఆర్ఎస్), జీవన్ రెడ్డి తాటిపర్తి (కాంగ్రెస్), పుప్పాల లింబాద్రి (బీఎస్పీ), అబ్బగోని అశోక్ గౌడ్ (బహుజన లెఫ్ట్ పార్టీ), అలీ మన్సూర్ (అన్నా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ), కండెల సుమన్ (ధర్మ సమాజ్ పార్టీ), గుయ్య సాయి కృష్ణమూర్తి (యుగ తులసి పార్టీ), గోలి నరేష్ (దళిత బహుజన పార్టీ), దేవతి శ్రీనివాస్ (బహుజన ముక్తి పార్టీ), భూక్యా నందు (విద్యార్థులు రాజకీయ పార్టీ), మొగిలి రాజ్ కుమార్ (ఇండియా ప్రజా బంధు పార్టీ), యోగేందర్ గట్ల (అలయన్స్ ఆఫ్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ పార్టీ), ఆరె రాజేందర్ (స్వతంత్ర), కొత్తకొండ శక్తిప్ర సాద్ (స్వతంత్ర), కోటగిరి శ్రీనివాస్ (స్వతంత్ర), గంట చరితా రావు (స్వతంత్ర), గోపి చంద్రయ్య (స్వతంత్ర), టుటుకూరు జీవన్ రెడ్డి (స్వతంత్ర), దేశబోయిన లక్ష్మీనారాయణ (స్వతంత్ర), బీబీ.నాయక్ (స్వతంత్ర), పాలమూరు సాయి నిఖిల్ (స్వతంత్ర), ప్రశాంత్ కట్రాజి (స్వతంత్ర), మాలావత్ విఠల్ (స్వతంత్ర), రాగి అనిల్ (స్వతంత్ర), రాపల్లి సత్య నారాయణ (స్వతంత్ర), రాపెల్లి శ్రీనివాస్ (స్వతంత్ర), వేముల విక్రమ్ రెడ్డి (స్వతంత్ర), సయ్యద్ అస్గర్ (స్వతంత్ర) అభ్యర్థులు బరిలో ఉన్నారని కలెక్టర్ వివరించారు. కాగా, ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులతో సోమవారం సాయంత్రం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు భేటీ అయ్యారు. ఎన్నికల సాధారణ పరిశీలకులు ఎలిస్ వజ్ ఆర్ సమక్షంలో ఈ.సీ మార్గదర్శకాలను అనుసరిస్తూ అభ్యర్థుల పేర్లను బట్టి, అధికార తెలుగు భాష వర్ణమాల ప్రకారంగా క్రమ సంఖ్యా, గుర్తులు కేటాయించారు. కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ కొనసాగిన నామినేషన్ల ఉపసంహరణ, గుర్తుల కేటాయింపు ప్రక్రియల్లో అదనపు కలెక్టర్ అంకిత్, ఆర్డీఓ రాజా తదితరులు పాల్గొన్నారు.

## 525 మంది రేసు గుర్రాలు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

సార్వత్రిక ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణకు గడువు సోమవారంతో ముగిసింది. రాష్ట్రంలోని 17 లోక్సభ స్థానాలకు 893 మంది నామినేషన్లు దాఖలు చేశారు. వారిలో 268 మంది అభ్యర్థుల నామినేషన్లను అధికారులు తిరస్కరించగా, మిగిలిన 625 మంది అభ్యర్థుల నామినేషన్లను ఆమెదించారు. వారిలో 100 మంది అభ్యర్థులు నామినేషన్లు ఉపసంహరించుకోగా, 525 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. ఈ మేరకు ఆయా నియోజకవర్గాల్లో పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితాను ఎన్నికల రిటర్నింగ్ అధికారులు విడుదల చేశారు. అత్యధికంగా సికింద్రాబాద్ బరిలో 45 మంది అభ్యర్థులు పోటీలో ఉండగా.. అత్యల్పంగా ఆదిలాబాద్ బరిలో 12 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. అదిలాబాద్ లోక్సభ స్థానానికి 13 మంది అభ్యర్థులు పోటీ నిలువగా, ఒకరు పోటీ నుంచి తప్పుకున్నారు. 12 మంది పోటీలో నిలిచారు. పెద్దపల్లి నియోజకవర్గానికి 49 మంది అభ్యర్థుల నామినేషన్లు ఆమోదం పొం దగా, వారిలో ఏడుగురు తమ నామినేషన్లను విరమించుకున్నారు.42 మంది అభ్యర్థులు పోటీలో ని లిచారు. కరీంనగర్ ఎంపీ బరిలో 33 మంది అభ్యర్థులు నిలవగా.. ఐదుగుర్లు పోటీ నుంచి తప్పుకున్నారు. 28 మంది బరిలో నిలిచారు. నామినేషన్ల ఉపసంహరణ తర్వాత నిజామాబాద్లో 29 మంది, జహీరాబాద్లో 19 మంది, మెదక్లో 44 మంది, మల్కాజిగిరిలో 22 మంది, సికింద్రాబాద్లో 45 మంది, హైదరాబాద్లో 30 మంది, చేవెళ్లలో 43 మంది, మహబూబ్నగర్లో 31 మంది, నాగర్కర్నూల్లో 19 మంది, నల్గొండలో 22 మంది, భువనగిరి బరిలో 39 మంది నిలిచారు. ఈ స్థానం నుంచి 12 మంది అభ్యర్థులు పోటీ నుంచి తప్పుకున్నారు. వరంగల్లో 48 మందిలో ఆరుగురు తమ నామినేషన్లు ఉపసంహరించుకోగా, 42 మంది పోటీలో నిలిచారు. మహబూబాబాద్లో ఇద్దరు పోటీ నుంచి తప్పుకోగా 23 మంది మిగిలారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం, 30-04-2024
6

# బాన్సువాడలో 108 అడుగుల హనుమాన్ విగ్రహా ఏర్పాటుకు శంఖుస్థాపన చేస్తా

**వచ్చే హనుమాన్ జయంతి నాటికి ..**
**నేను హనుమాన్ భక్తుడిని..**
**భారతదేశంలో ఎక్కడా 108 అడుగుల హనుమాన్ విగ్రహం లేదు.**
**మొదటిసారిగా బాన్సువాడలో నిర్మిస్తాం**
**మాజీ ఎన్డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి స్పష్టీకరణ**

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ బారాస పార్టీ అభ్యర్థి గాలి అనీల్ కుమార్ కి మద్దతుగా సోమవారం బాన్సువాడ గ్రామీణ మండలం రాంపూర్, పులికుచ్చ తాండా, రాంపూర్ తాండా గ్రామాలలో ప్రచారం నిర్వహించిన బారాస పార్టీ నియోజకవర్గ ఇంచార్జి, మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి .ఈసందర్భంగా పోచారం భాస్కర్ రెడ్డి ప్రసంగిస్తూ.. మా బలం,మా బలగం,మా గుండె ధైర్యం మీరే..కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి నాలుగు నెలలు అయింది, ఇప్పటి వరకు రైతులకు, పేదలకు ఎలాంటి సహాయం అందలేదు. నాలుగు నెలల క్రితం జరిగిన శాసనసభ ఎన్నికలలో బాన్సువాడ నియోజకవర్గం నుండి పోచారం శ్రీనివాసరెడ్డి కి మంచి మెజారిటీ ఇచ్చారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కూడా బారాస పార్టీ అభ్యర్థి గాలి అనీల్ కుమార్ కి కూడా మనమందరం మద్దతు తెలిపి మంచి మెజారిటీతో గెలిపించాలి.మన బాన్సువాడ నియోజకవర్గంలో బారాస పార్టీ గెలిచినా రాష్ట్రంలో మాత్రం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చింది.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి నాలుగు నెలలు అయింది. డిసెంబర్ 9న అధికారంలోకి రాగానే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. ఎవరికైనా వచ్చిందా అని రైతన్నలను అడుగుతున్నా. ఆర్టీసీ కి నష్టాలు వస్తున్నాయనే సాకుతో ఎన్నికలు అయిపోగానే ఈ ఉచిత ప్రయాణంను ఎత్తివేస్తారు.రద్దీకి అనుగుణంగా అవసరమైనన్ని బస్సులను ఏర్పాటు చేయకపోవడంతో ప్రస్తుతం మహిళలు ఇబ్బందులు పడుతున్నారు. సీట్ల కోసం నిత్యం గొడవలుజరుగుతున్నాయి. మగవాళ్ళు డబ్బులు పెట్టి టికెట్ కొనుక్కుని ఎక్కితే సీట్లు ఉండడం లేదు.ఆటో డ్రైవర్లు రోడ్డు మీద పడ్డరు.ఉచిత ప్రయాణం పథకంతో బస్సులలో రద్దీ పెరుగుతదని తెలిసినా బస్సుల సంఖ్యను పెంచడం లేదు.కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకం కింద లక్షా నూటపదహార్లతో పాటుగా తులం బంగారం ఇస్తామన్నారు, ఇప్పటి వరకు ఇత్తడి కూడా లేదు.కేసీఆర్ ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు పేదలకు ఠంచనుగా పెన్షన్లు వచ్చేవి. రైతుబంధు డబ్బులు సమయానికి రైతుల బ్యాంకు అకౌంట్లలో వేసేవారు. పెళ్ళైన రెండు నెలలోనే కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకం లక్షా నూటపదహార్లు అందేవి. 24 గంటల కరంటు ఉండేది, ఏనాడు పంటలు ఎండిపోలేదు.ఈ యాసంగిలో రాష్ట్రంలో ఇరవై లక్షల ఎకరాల పంటలు ఎండిపోయాయి.ఉన్న నీటిని సక్రమంగా వాడుకునే తెలివి లేక పంటలుఎండబెట్టారు.ప్రభుత్వాన్ని నడపడం కాంగ్రెస్ నాయకులకు చేతకావడం లేదు. ప్రజల జీవితాలలో మన్ను పోస్తున్నారు.ఆగస్టు 15 లోగా రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎక్కడికి పోయినా దేవుళ్ళ మీద ఒట్లు పెడుతున్నడు. మీకు మనసులో నిజంగా ఇచ్చే ఉద్దేశ్యమే ఉంటే దేవుళ్ళ మీద ఓట్లు వేయాల్సిన అవసరం లేదు. దేవుళ్ళను కూడా మోసం చేస్తున్నడుసంవత్సరం నాది కాదు అనుకుంటే, నలబై వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేస్తా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నాడు.అంటే ఆయన అవినీతి పరుడు అని ముఖ్యమంత్రే ఒప్పుకున్నాడు. సంపాయించడానికి, కొల్లగొట్టడానికి ముఖ్య మంత్రి అయిండా ? కాంగ్రెస్ పార్టీ నుండి బాన్సువాడ నియోజకవర్గంలో పెత్తనం చెలాయిస్తున్న వ్యక్తి అంతకు ముందు ఎల్లారెడ్డి నియోజకవర్గంలో మంచి పనులు చేయలేదు కాబట్టే అక్కడి ప్రజలు తరిమారు. ఇక్కడ గ్రూపులతో గొడవలు పడుతు న్నారు. గిరిజన జడ్పిటిసిని తిట్టాడు. బిజేపీ పార్టీ మతం పేరుతో రాజకీయాలు చేస్తుంది.ప్రతి వ్యక్తి బ్యాంకు అకౌంట్లో పదిహేను లక్షల రూపాయలు వేస్తా, ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తాం అని మోడీ అన్నడు. ఏది లేవు. ఏమైనా అడిగితే జై శ్రీరాం అంటారు, మనమందరం కూడా హిందువులమే కదా. నేను హనుమాన్ భక్తుడినే, రాముడు కేవలం బిజెపి పార్టీ నాయకులకే స్వంతమా ?. మొన్న శ్రీరామనవమిని మనమందరం మంచిగా చేసుకున్నాం. పోచారం శ్రీనివాసరెడ్డి తిమ్మాపూర్ దేవాలయాన్ని అద్భుతంగా నిర్మించారు. ప్రతి గ్రామంలో దేవాలయాలు, మజీద్ లు, చర్చిల నిర్మాణానికి నిధులు ఇచ్చారు. వచ్చే హనుమాన్ జయంతి నాటికి బాన్సువాడ లో 108 అడుగుల హనుమాన్ విగ్రహా ఏర్పాటుకు శంఖుస్థాపన చేస్తాము. భారతదేశంలో ఎక్కడా 108 అడుగుల హనుమాన్ విగ్రహం లేదు. మొదటిసారిగా బాన్సువాడ లో నిర్మిస్తాము.పదేళ్ళు ఎంపీ గా పనిచేసి ఇప్పుడు బిజెపి అభ్యర్థిగా ఉన్న బిబి పాటిల్ బాన్సువాడ నియోజకవర్గంలో అభివృద్ధికి నిధులు తేలేదు.అంతకు ముందు అయిదేళ్ళు ఎంపీ గా పనిచేసిన కాంగ్రెస్ అభ్యర్ధి సురేష్ షెట్కార్ కూడా ఏం పని చేయలేదు.పదిహేను సంవత్సరాలు ఏ పని చేయని వాళ్ళకు మనం ఎందుకు ఓటు వెయ్యాలి.గాలి అనీల్ కుమార్ బిసి బిడ్డ. అందరం కలిసి బలహీన వర్గాల బిడ్డను బారీ మెజారిటీతో గెలిపించాలి. అప్పుడే యువకులకు ఉద్యోగ అవకాశాలు వస్తాయి.అందరం కారు గుర్తుపై ఓటు వేసి బారాస పార్టీ అభ్యర్థి గాలి అనీల్ కుమార్ ని బ్రహ్మాండమైన మెజారిటీతో గెలిపించాలి అని ఓటర్ మహాశయులను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా రైతుబంధు అధ్యక్షుడు డాక్టర్ దుద్దాల అంజిరెడ్డి ,బాన్సువాడ మండల వైస్ ఎంపిపి హరి సింగ్ నాయక్, బాన్సువాడ బారాస మండల పార్టీ అధ్యక్షుడు బానోత్ మోహన్ నాయక్, నాయకులు దొడ్ల వెంకటరామిరెడ్డి, దేశాయి పేట్ సొసైటీ వైస్ చైర్మన్ అంబర్ సింగ్, తో పాటు స్థానిక బారాస ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు, తదితరులు, పాల్గొన్నారు.

# కేంద్ర పథకాలు ప్రజలకు విహారించాలి



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

నరేంద్ర మోడీ అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించాలని బిజెపి మండల ఇంచార్జ్ శ్రీధర్ రెడ్డి చెప్పారు. మండలంలోని జంగంపల్లి గ్రామంలో పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల్లో జైరాబాద్ బిజెపి అభ్యర్థి బీబీ పాటిలను భారీ మెజార్టీతో గెలిపించాలని తెలిపారు. ఇంటింటా కేంద్ర పథకాలను ప్రచారం చేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో గ్రామ బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లో చేరిన గుత్తా అమిత్



టైమ్స్ అప్ వార్త - సంస్థాన్ నారాయణపూర్

తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కుమారుడు అమిత్ కాంగ్రెస్ పార్టీలో చేరారు నలగొండ టిఆర్ఎస్ టికెట్ ఆశించి భంగపడ్డ ఆయన ఏఐసీసీ నేత రాష్ట్ర ఇన్చార్జి దీపా దాస్ మున్షి. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమక్షంలో హస్తం పార్టీ తీర్థం ఉంచుకున్నారు అటు త్వరలోనే గుత్త సుఖేందర్ రెడ్డి కూడా పార్టీ మారే ఛాన్స్ ఉందనే ప్రచారం

# ఇసుక అక్రమ రవాణా చేస్తున్న టిప్పర్ల పట్టివేత

**బైండోవర్ చేసినా మారని తీరు..**

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



ప్రతిరోజు తెల్లవారుజామున అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారని సమాచారంతో సోమవారం తెల్లవారు జామున మూడు టిప్పర్ లను పట్టుకున్నట్లు బోధన్ రూరల్ ఎస్సై నాగనాథ్ తెలిపారు. మంజీరా పరివాహక ప్రాంతం బోధన్ మండలం ఖండ్గావ్, బిక్నెల్లి గ్రామాల నుండి బోధన్ వైపుగా ఇసుకను అక్రమంగా తరలిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు రూరల్ పోలీస్ సిబ్బంది ఇసుక టిప్పర్లను అడ్డుకొని పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగిందిని ఎస్ఐ తెలిపారు. ప్రభుత్వ అనుమతి లేకుండా నిబంధనలకు విరుద్ధంగాఎవరైనా ఇసుక, మొరం, మట్టి తరలిస్తే కేసులు నమోదు చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఇసుక అక్రమ రవాణా చేస్తున్న పలువురిని గతంలో బోధన్ తహసీల్దార్ వద్ద బైండోవర్ చేసిన ఇసుక అక్రమ రవాణా చేసేవారు బెదరడంలేదు. కేసులు చేయకుండా నామ మాత్రపు జరిమానాలు విధించడంతో తిరిగి తమ అక్రమ దందాను కొనసాగిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. బైండోవర్ చేసిన వ్యక్తులు ఇసుక అక్రమ రవాణా చేసి తిరిగి దొరికిన అధికారులు చూసి చూడనట్టు వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తోంది.

# కేసిఆర్‌కు బ్రహ్మరథం పట్టిన ప్రజలు..!





టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం ఖమ్మం జిల్లా కేంద్రానికి వెళ్తున్న కేసిఆర్ బస్సు యాత్రకు మరిపెడ మండల కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులు,ప్రజలు ఘన స్వాగతం పలికారు.వరంగల్ పార్లమెంట్ ఎన్నికల పర్యటన ముగించుకొని ఖమ్మం పట్టణంలో నిర్వహించనున్న రోడ్ షోకు వెళ్తున్న క్రమంలో మరిపెడ పట్టణ కేంద్రానికి చేరుకోగానే,మానుకోట ఎంపీ మాలోతు కవిత,మాజీ మంత్రి ధరంసోత్ రెడ్యానాయక్ ల ఆధ్వర్యంలో భారీగా చేరుకున్న భారాస నాయకులు, కార్యకర్తలు మంగళహారతులు ఇచ్చి,పూలను జల్లి బీఆర్ఎస్ అధినేతకు ఘనంగా స్వాగతం పలికారు. కాగా ఎన్నికల ప్రచారంలో భాగంగా ఖమ్మం వెళ్తున్న కేసీఆర్ మరిపెడ మండలంలోని ఎల్లంపేట స్టేజీ తండా వద్ద బస్సు యాత్రకు కాసేపు బ్రేక్ ఇచ్చి స్థానికులతో ఉల్లాసంగా గడిపారు.మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర రావు,ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావులతో కలసి రోడ్డు పక్కన గల ఓ చిన్న హొటల్ లో టీ తాగరు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ నూకల వెంకటేశ్వర రెడ్డి, ధరంసోత్ రవిచంద్ర, ఎంపీపీ అరుణ రాం బాబు, మున్సి పల్ చైర్ పర్సన్ గుగులోతు సింధు, జడ్పిటిసి శారదా రవీందర్, రామడుగు అచ్చుత రావు, కుడిత మహేందర్ రెడ్డి, గంట్ల మహిపాల్ రెడ్డి, ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, దిగజర్ల శ్రీనివాస్, గంధ సిరి కృష్ణ,కేలోతు వస్త్రం, మక్సుద్ తదితరులు పాల్గొన్నారు.



# ఆర్ఎంపీ వైద్యుడి నిర్లక్ష్యానికి యువకుడి బలి

**గంట వ్యవధిలో 7 ఇంజక్షన్లు ఇచ్చిన ఆర్ఎంపీ**
**అపస్మారక స్థితిలోకి వెళ్లి హైదరాబాద్ లో మృతి చెందిన యువకుడు**
**పరారీలో ఆర్ఎంపీ, కేసు నమోదు**

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా:



ఆర్ఎంపీ వైద్యుడి నిర్లక్ష్యానికి యువకుడు బలయ్యాడు. జ్వరానికి చికిత్స కోసం వెళ్తే తెలిసీ తెలియని వైద్యం చేయడం వల్ల ఓ ఆటో డ్రైవర్ ప్రాణాలు కోల్పోయిన దుర్ఘటన వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలంలో చోటు చేసుకుంది. మృతుడి భార్య పోలీసులకు చేసిన ఫిర్యాదు మేరకు, వర్ధన్నపేట పట్టణానికి చెందిన కత్తి నవీన్(28) ఆటో నడుపుకుంటూ కుటుంబాన్ని పోషించుకునేవాడు. ఈనెల 26వ తేదీ నాడు తీవ్ర జ్వరం, నీరసంతో బాధపడుతుండగా భార్య మేఘన అతన్ని వర్ధన్నపేట ఫిరంగిగడ్డలో ఉన్న ఆర్ఎంపీ డాక్టర్ ఆడెపు శ్రీనివాస్ వద్దకు తీసుకెళ్లింది. సదరు ఆర్ఎంపీ డాక్టర్, కత్తి నవీన్ పరీక్షించి అతనికి కుడి, ఎడమ తొంటికి 2 ఇంజక్షన్లు ఇవ్వడంతో పాటు గ్లూకోజ్ లో మరో 4 ఇంజక్షన్లు వెంట వెంటనే ఇచ్చా డు. దాంతో అతను అపస్మారక స్థితిలోకి వెళ్లగా, సదరు ఆర్ఎంపీ వెంటనే మరో ఇంజక్షన్ ఇచ్చాడు. ఇలా గంట వ్యవధిలోనే 7 ఇంజక్షన్లు ఇవ్వడంతో పరిస్థితి విష మించింది. ఇది గమనించిన కుటుంబసభ్యులు సదరు ఆర్ఎంపీని నిలదీయడంతో అతను భయపడి వెంటనే కత్తి నవీన్ స్థానిక ప్రైవేట్ హాస్పిటల్ కు తీసుకెళ్లగా వాళ్లు పరిస్థితి చాలా సీరియస్ గా ఉందని చెప్పడంతో నవీన్ ను వరంగల్లులోని గార్డియన్ హాస్పిటల్లులో చేర్పించారు. అక్కడ ఒక్కరోజు చికిత్స తర్వాత పరిస్థితి మరింత విషమించడంతో ఈనెల 28న హైదరాబాద్ లోని యశోద ఆస్పత్రికి తీసుకెళ్లగా అప్పటికే మృతి చెందాడని వైద్యులు నిర్ధారించారు. ఆర్ఎంపీ డాక్టర్ ఆడెపు శ్రీనివాస్ నిర్లక్ష్యం, ఇష్టారాజ్యంగా చికిత్స చేయడం వల్లే తన భర్త ప్రాణాలు కోల్పోయాడంటూ భార్య మేఘన, వర్ధన్నపేట పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇదిలా ఉంటే, తన నిర్లక్ష్యం వల్ల నవీన్ చనిపోయాడని తెలిసిన వెంటనే ఆర్ఎంపీ శ్రీనివాస్ వర్ధన్నపేట నుంచి పరారయ్యాడు. అలాగే, బాధిత కుటుంబం తనపై కేసు పెట్టకుండా ఉండడానికి వాళ్లను డబ్బుల రూపేణా ప్రలోభ పెట్టడానికి ప్రయత్నించినట్లు సమాచారం. ఐతే, బాధిత కుటుంబం అందుకు ఒప్పుకోకుండా తమకు న్యాయం చేయాలంటూ పోలీసులను ఆశ్రయించారు. ప్రభుత్వాసుపత్రిలో సమయానికి రాని డాక్టర్లు మండలంలో చెలరేగిపోతున్న ఆర్ఎంపీలు వర్ధన్నపేట ప్రభుత్వాసుపత్రిలో డాక్టర్లు సమయానికి రావడం లేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రైవేటు హాస్పిటళ్లలో ట్రీట్మెంట్లు చేసుకుంటూ గవర్నమెంట్ హాస్పిటల్ కు ఇష్టం వచ్చిన టైంలో వస్తూ తమను సరిగా పట్టించుకోవడం లేదని రోగులు మండిపడుతున్నారు. ప్రభుత్వ డాక్టర్ల వైఖరి, ఆర్ఎంపీలు, ప్రైవేటు డాక్టర్లకు వరంగా మారడంతో వాళ్లు చెలరేగిపోతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు గవర్నమెంట్ హాస్పిటల్ లో మెరుగైన వైద్య సేవలు అందేలా చేస్తే ఆర్ఎంపీలు, ప్రైవేటు హాస్పిటళ్లకు వెళ్లే బాధ తప్పుతుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.

# రచయితలపై బిజెపి గుండాలు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

**నవ తెలంగాణ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆంగోతు చందూలాల్**



టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

కాకతీయ యూనివర్సిటీ హనుమకొండలో (28 ఏప్రిల్ 2024. ఆదివారం) సమూహ సాహిత్య సదస్సు జరిగింది. అయితే మధ్యలో కొంతమంది మతోన్మాదులు ఉద్దేశపూర్వకంగానే పని గట్టుకొని ఎస్సీ, ఎస్టీ, బీసీ లు, కవులు, కళాకారులు మేధావులు సామాజిక వేత్తలు, ఉద్యమకారులపై విరుచుకుపడ్డారు. అల్లరి మూకలు చేసిన నినాదాలను నవతెలంగాణ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆంగోతు చందూలాల్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ.... గమనించినట్లయితే రాబోవు కాలంలో ప్రశ్నించే గొంతుకల కుత్తుకలు నొక్కే విధంగా ఉన్నాయి. బిజెపి మూడవసారి అధికారంలోకి వచ్చినట్లయితే దక్షిణ భారతదేశంలో రోడ్ల వెంట రక్త మరకలను దాటుకుంటూ పోవాల్సి వస్తుంది. ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని వ్యతిరేకించే శక్తులు తమ తమ బేధాలను మరిచి ఐక్యమయ్యే సమయం ఆసన్నమైనదని అన్నారు. కాకతీయ యూనివర్సిటీలో జరిగిన దాడిని సభ్య సమాజం స్పందించాలని వచ్చే పార్లమెంటే ఎన్నికల్లో బిజెపి పార్టీని బొంద పెట్టాలని సూచించారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం, 30-04-2024
7

## కూకట్ పల్లిలో టిఆర్ఎస్‌కు బిగ్ షాక్

### నియోజకవర్గం మీడియా కోఆర్డినేటర్ పిడికిటి గోపాల్ చౌదరి కాంగ్రెస్‌లో చేరిక

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్పల్లి నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీకి పెద్ద షాకే తగిలింది ఇన్నాళ్ళు టిఆర్ఎస్ పార్టీకి నియోజకవర్గంలో కోఆర్డినేటర్ గా ఉన్న పిడికిటి గోపాల్ చౌదరి సోమవారం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కూకట్పల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ బండి రమేష్ తన నివాసంలో చౌదరికి కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేస్తూ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని రమేష్ ఈ సందర్భంగా చౌదరికి సూచించారు.

## చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల నేపథ్యం లో చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి కి మద్దతుగా సోమవారం శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని 121కూకట్ పల్లి డివిజన్ లోని ప్రగతీ నగర్ లలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ ఆదేశానుసారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు పాల్గొని చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈకార్యక్రమంలో ప్రగతీ నగర్ కాంగ్రెస్ నాయకులు మాచర్ల విష్ణు, శ్రీరాములు వెంకటేష్, శంకర్రావు, శ్రీనివాస్ ముదిరాజ్, రఘు గౌడ్, బాలరాజు, నాగేందర్, వాణి, బ్రహ్మం, త్రిమూర్తులు మరియు డివిజన్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

## కూకట్ పల్లిలో అండర్ వాటర్ టన్నెల్ అక్వేరియం ఎక్స్పో ఎగ్జిబిషన్

### క్యూబా డైవింగ్ మా ప్రత్యేకత..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్ పల్లి మెట్రో సమీపంలో ట్రక్ పార్క్ మైదానంలో అండర్ వాటర్ టన్నెల్ అక్వేరియం ఎక్స్పో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్యంగా పిల్లలను పెద్దలను విశేషంగా ఆకట్టుకుంటున్న అండర్ వాటర్ టన్నెల్, మొట్టమొదటి సారిగా హైదరాబాద్ నగర వాసుల కు, వేసవి సెలవుల్లో విద్యార్థుల కు,చిన్నారుల కు 60 రోజుల పాటు ఈ అండర్ వాటర్ టన్నెల్ క్యూబా డైవింగ్, అలరించు నుంది. ఇందులో దాదాపు 600 రకాలకు పైగా చేపలు, స్టార్ ఫిష్, గోల్డ్ ఫిష్, ఎలక్ట్రిక్ ఈల్, అమెజాన్ నదిలో మాత్రమే కనిపించే అలిగేటర్ ఫిష్, వంటి ఎన్నో రకాల చేపలు,ఇంకా సముద్ర జీవాలు, సందర్శకుల కు మధురాను బూతి ని ఇవ్వనుంది. అందరూ అనందించేలా క్యూబా డైవింగ్, షాపింగ్, ఏమ్యూజిమెంట్ పార్క్, ఫుడ్ కోర్ట్,దేశం లోని అన్ని రకాల హ్యాండీ క్రాఫ్ట్,చేనేతలతో ప్రత్యేక వస్తువులు,ఈ ఎగ్జిబిషన్ ప్రత్యేకం.క్యూబా డైవింగ్ చేయాలను కునే వారు ఉదయం 8 గంటల నుండి 11 గంట ల వరకు రావచ్చని ఎగ్జిబిషన్ నిర్వాహకులు రాజశేఖర్ రెడ్డి తెలియ జేశారు.

## ఎన్నికల్లో చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిస్తాం

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అక్బర్ అలీ

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం



నారాయణపురం రాబోయో భువనగిరి పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపిస్తాం అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కులు అక్బర్ అలీ ఓ ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100వంద, రోజుల్లో ఇచ్చిన 6ఆరు, గ్యారంటీలను నెరవేర్చమని ఇది ప్రజా పాలన ప్రభుత్వమని, కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం శాయశక్తులా పనిచేస్తమన్నారు. భువనగిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ ని మునుగోడు నియోజకవర్గం నుండి అత్యదిక మెజారిటీ తో గెలిపించుకుంటామని,అలాగే కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉ ంటే బడుగు బలహీన వర్గాలు,రైతులు సుబిక్షంగా ఉంటారని,అందరికి న్యాయం జరుగుతుందని అన్నారు. చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించడానికి నాయకులు, కార్యకర్తలు,కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని ఎమ్మెస్సీఫారం గ్రామంలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మెట్టు భూమయ్య(65) అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందారు. మెట్టు భూమయ్య వృద్ధాప్య పింఛన్ తీసుకోవడానికి తన స్వగ్రామమైన ఠానాకలాన్ నుండి ఎడపల్లి మండల కేంద్రంలో గల పోస్టాఫీసుకు మోపెడ్ పై వెల్లారు. పింఛన్ తీసుకొని తిరుగు ప్రయాణంలో ఇంటికి వస్తున్న సమయంలో ఎమ్మెస్సీఫారం గ్రామంలో గల పెట్రోల్ బంక్ కు మోపెడ్ పై రోడ్డు క్రాస్ చేస్తుండగా వేగంగా వచ్చిన కారు భూమయ్య మోపెడ్ ను ఢీ కొట్టింది. దీంతో భూమయ్య అక్కడిక్కడే మృతి చెందాడు. విషయం తెలిసిన ఎడపల్లి పోలీసులు సంఘటనా స్తలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం బోధన్ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# రైతుల పేరుతో చెరువు మట్టి అనుమతులు

## రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులకు మట్టి తరలింపు.. పట్టించుకోని ఇరిగేషన్ అధికారులు

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్







ప్రభుత్వం నిబంధన పక్కన పెట్టి ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టి కొందరు మట్టి వ్యాపారస్తులు వారి ఇష్టానుసారంగా ప్రభుత్వ అధికారుల నుంచి రైతుల పేరుతో అనుమతుల తీసుకోని రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులకు మట్టిని యథేచ్ఛగా మట్టిని తరలిస్తున్నారు. మండలంలోని రామాపురం , పెద్దబీరవల్లి, మరికొన్ని గ్రామల చెరువు మట్టిని 20 రోజుల నుండి విచ్చలవిడిగా చెరువులో గోతులు పెడుతూ ట్రాక్టర్ల సహాయంతో మట్టిని మరొక ప్రాంతానికి తరలించి డబ్బులను వెనకేసుకుంటున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు పట్టించుకోకపోవడం కొంతమంది ఫిర్యాదు చేసిన అధికారులు పట్టించుకోకపోవడంతో మట్టి వ్యాపారస్తులు అధికారులతో మధ్య ఏదైనా ఒప్పందం కుదిరిందా.. అనే అనుమానాలను ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.

### రైతుల పేరు చెప్పి మట్టి తరలింపు..

మట్టి వ్యాపారస్తులు ఎవరికైతే మట్టి అవసరం ఉంటుందో వారిని గుర్తిస్తారు. దూరాన్ని బట్టి రేటును ఫిక్స్ చేసుకుంటారు. ట్రాక్టర్‌కు ఒక రేటు మాట్లాడుకుంటారు. ఆ తర్వాత మట్టిని వారికి తోలు తారు. ఎవరైనా వచ్చి అడిగితే రైతుల పేరు చెప్పి మట్టిని తరలిస్తామని చెబుతారు. చెరువు మట్టిని రైతులు తోలుకునేందుకు ప్రభుత్వం కొంత వెసులుబాటు కల్పించింది .దీనిని కొందరు సాకుగా చూపుతూ రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులకు వందల టిప్పుల్లో మట్టిని తరలిస్తు ప్రతి ఒక్కరూ మట్టి వ్యాపారం చేస్తూ రైతుల పంట పొలాలకు అని చెబుతూ ఒక మట్టి దందాను నడిపిస్తున్నారు.

### ఇష్టానుసారంగా తవ్వకాలు..

చెరువు మట్టిని తరలించేందుకు వ్యాపారస్తులు జేసీబీలు, క్రేన్ల సహాయంతో వారికి అనుకూలమైన ప్రదేశాన్ని గుర్తించి అక్కడ గోతులు తవ్వి మట్టిని తీసి ట్రాక్టర్ల సహాయంతో మట్టిని మరొక చోటకు తరలిస్తున్నారు. ఈ ట్రాక్టర్ డ్రైవర్లు అధిక ట్రిప్పులు పడాలనే ఉద్దేశంతో మితిమీరిన వేగంతో నడుపు కుంటూ వెళ్తున్నారు. ఈ మట్టిని తరలించే ప్రాంతానికి వెళ్లాలంటే ప్రధాన రహదారిపై వెళ్ళాలి. ఈ రహదారిపై నిత్యం అనేక వాహనాలు తిరుగుతుంటాయి. ట్రాక్టర్లు తిరగడం వలన ఆ మట్టి ట్రాక్టర్ల ట్రాలీ నుంచి రోడ్డుపై పడటం అలాగే ట్రాక్టర్ తిరగడం వలన దుమ్ము ధూళి పడి ఆ రోడ్డుపై వెళ్లే వాహన దారులు తీరు ఇబ్బందులకు గురవుతున్నారు.

### గుంటలు లోతుగా పెట్టడం వల్ల ప్రమాదం..

ప్రస్తుతం చెరువులు పూర్తిగా ఎండిపోవడంతో చెరువు మట్టిని ఇష్టానుసారంగా గుంతలు పెట్టి మట్టిని ఎత్తడం జరుగుతుంది. ఇలా చేయడం వలన చెరువులో నీళ్లు చేరితే అందులో ఎక్కడ గుంటలు ఉన్నాయో అర్థమయ్యే పరిస్థితి ఉండదు. అలాగే మత్య సొసైటీ సభ్యులు చాపలు పోసి మళ్లీ వాటిని పట్టాలన్న ఇబ్బంది పడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఇలా చేయడం వల్ల పశువులు నీళ్ళకు వెళ్లి ఆ గుంటలో పడే ప్రమాదం కూడా ఉ ంది. వీటన్నింటినీ ఆలోచించకుండానే వ్యాపారస్తులు వారి స్వలాభం కోసం ఇలా మట్టిని గుంటలు పెట్టి మరి ఎత్తడం జరుగుతుంది.

### పట్టించుకోని మండల అధికారులూ

మండల పరిధిలో చెరువుల నుంచి మట్టి తోలేందుకు అనుమతులు కొంతమంది తీసుకుంటున్నారు.మరి కొంత మంది మాత్రం ఎటువంటి అనుమతుల లేకుండా మట్టిని తరలిస్తున్నారని స్థానికులు పోలీసులకు, ఇరిగేషన్ అధికారులకు సమాచారం అందించిన వారు ఏ మాత్రం సంబంధం లేదు అన్నట్లుగా వ్యవహరించడం పట్ల పిర్యాదు దారులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈరోజు మట్టి తవ్వకాలు జరుగుతున్నట్లు తనకు తెలియదని వెంటనే అధికారులను పంపించి ఆపివేస్తామన్నారు. ఇదే విషయమై స్థానిక ఇరిగేషన్ డీఈ తమ్మరపు వేంకటేశ్వర్లు వివరణ కోరగా రైతుల పేరుతో మట్టిని వేంచర్లకు తోలితే వారి అనుమతుల రద్దు చేస్తామని అన్నారు అని కానీ ఎక్కడా అలా చేసిన దాఖలాలు లేవని స్థానికులు అంటున్నారు.

## నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం

### పాల్గొననున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



మంగళవారం మధిర నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు సమావేశం మధ్యాహ్నం 3గంటలకు మధిర పట్టణంలోని శ్రీ రస్తు ఫంక్షనల్ హాల్ నందు నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు .మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు ,పొంగులేటి శ్రీనివాసరెడ్డి,ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి పాల్గొననున్నారు. కావున ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని బోనకల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాలి దుర్గారావు కోరారు

## పంట అవశేషాలు కాల్చకుండా వాతావరణ కాలుష్యాన్ని అరికట్టండి

### మండల వ్యవసాయ శాఖ అధికారిని సర్వశుద్ధి సరిత



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

మండల పరిధిలో గ్రామాల రైతులు మొక్కజొన్న, వరి పంట కోతల అనంతరం మిగిలిన పంట అవశేషాలను కాల్చకుండా, నేలలో కలియ దున్నడం ద్వారా అని రైతులకు క్షేత్ర స్థాయిలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సర్వశుద్ధి సరిత రైతులకు తెలియజేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొక్కజొన్న, వరి పంట అవశేషాలు తగులబెట్టడం ద్వారా అనేక అనర్థాలు జరుగుతున్నాయి. నేలకు మేలు చేసే క్రిమికీటకాలు నశించడమే కాదు, భూమిలో సారం తగ్గిపోవడం, వాయు కాలుష్యం పెరిగిపోవడం లాంటి నష్టాలు కలుగుతున్నాయి.ముఖ్యంగా ఎండ కాలంలో అవశేషాలు కాల్చివేయడంతో భారీ అగ్నిప్రమాదాలు సంభవిస్తున్నాయి. కొన్నిసార్లు విలువైన ఆస్తులు, మూగజీవాలు అగ్నికి బలవుతున్నాయి. విపరీతమైన వేడితో భూమి సారాన్ని కోల్పోతుంది. ముఖ్యంగా నత్రజని, పాస్పరస్ లాంటి పోషక పదార్థాల శాతం తగ్గి దిగుబడి పోతుంది. భూమికి పీచు పదార్థంగా ఉ పయోపగడే అవశేషాలు కాలిపోతాయి. పంటలకు అవసరమైన ఖనిజ లవణాలు దెబ్బతింటాయి. మేలు చేసే సూక్ష్మ జీవులు చనిపోతాయి. దీంతో ప్రకృతి సమతుల్యత దెబ్బతింటుంది. గట్లు, మొరం గడ్డలపై ఉన్న పచ్చని చెట్లు కూడా ఒక్కోసారి బుగ్గవుతున్నాయి. కావున మండలంలో ఉన్న రైతులు తప్పకుండా ఈ సూచనలు పాటించాలని ఆమె తెలియజేశారు.

## బోనకల్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఐపిఎస్ చరణ్ జిత్ సింగ్

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్




ఖమ్మం జిల్లాలో జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లాకు ప్రత్యేక పోలీస్ అధికారిగా నియమించిన ఐపిఎస్ చరణ్ జిత్ సింగ్ సోమవారం స్థానిక బోనకల్ పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఎలక్షన్ కోడ్ నియమావళి అమల్లోకి వచ్చిన అనంతరం పోలీస్ స్టేషన్లో నమోదు చేసిన పలు రికార్డులను పరిశీలించారు. ఎలక్షన్ కోడ్ పూర్తీ అయ్యేవరకు కఠిన ఆంక్షలు అమల్లో ఉంటాయని వాటిని పూర్తీ స్థాయిలో అమలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపిఎస్ అవినాశ్,మధిర సీఐ మధు, బోనకల్ ఎస్సై కడగండ్ల మధు బాబు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## విద్యుత్ కోత అవాస్తవం

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



ఉస్మానియా యూనివర్సిటీలో విద్యుత్తు, తాగునీటి కొరత ఉందంటూ చీఫ్ వార్డెన్ తప్పుడు ప్రకటన చేశారని డిప్యూటీ సి ఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. ఉ స్మానియా యూనివర్సిటీలో విద్యుత్తు, తాగునీటి కొరత అంటూ కొంతమంది ప్రకటనలు ఇవ్వడం, సో షల్ మీడియాలో వైరల్ చేయడంతో తాను విచారణకు ఆదేశించినట్టు తెలిపారు. వెను వెంటనే విచారణ చేసిన అధికారులు విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేదని ప్రాథమిక నివేదికలో స్పష్టం చేశారని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క వివరించారు. తాగునీరు, విద్యుత్తు కొరత మూలంగా మే ఒకటి నుంచి, 31 మే వరకు ఉస్మానియా యూనివర్సిటీ హాస్టళ్లు, మెస్‌లు మూసి వేస్తున్నట్టు చీఫ్ వార్డెన్ ఒక ప్రకటన చేశారని, దీంతో విద్యార్థుల్లో ఆందోళన మొదలైనట్టు గమనించి తమ ప్రభుత్వం వెంటనే తగిన చర్యలు చేపట్టామని అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్‌లోని 33/11 కెవి సబ్ స్టేషన్ నుంచి రెండు ప్రత్యేక 11కెవి ఫీడర్ల ద్వారా నిరంతరం యూనివర్సిటీ మొత్తానికి విద్యుత్ సరఫరా జరిగిందన్న విషయం మీటర్ రీడింగ్‌ల ద్వారా స్పష్టమైనట్టు అధికారులు వారి నివేదికలో పేర్కొన్నట్టు తెలిపారు. వాస్తవాలు ధృవీకరించుకోకుండా తప్పుడు ప్రకటన చేసిన చీఫ్ వార్డెన్‌కు యూనివర్సిటీ రిజిస్టార్ ద్వారా షోకాస్ నోటీసు జారీ చేసినట్టు తెలిపారు. యూనివర్సిటీలో చదువుకునే విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని డిప్యూటీ సిఎం స్పష్టం చేశారు. విద్యుత్తు, తాగునీటి సదుపాయాలను వెనువెంటనే పునరుద్ధరించాలని అధికారులను ఆదేశించామన్నారు. యూనివర్సిటీ విద్యార్థులు ఏమాత్రం ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని, నిశ్చింతగా యూనివర్సిటీలో ఉండి స్వేచ్ఛగా చదువుకోవచ్చని చెప్పారు. ఖాళీ చేయాల్సిన అవసరం విద్యార్థులకు ఏమాత్రం లేదని పేర్కొన్నారు. గత ప్రభుత్వం అలవాటు మాదిరిగానే ఈ ఏడాది కూడా అధికారులు ప్రకటన చేసినట్టు తమ దృష్టికి వచ్చిందన్నారు. గత ఏడాది జారీ చేసిన ప్రకటన తమ వద్ద ఉందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు, నిరుద్యోగులకు ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలిపారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
30-04-2024


# జూటా మాటలు నమ్మి మళ్లీ మోసపోవద్దు..

**వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్**

**టైమ్స్‌ఆఫ్ వార్త-ఉమ్మడి వరంగల్ జిల్లా:**

కాంగ్రెస్ హామీలను, సీఎం రేవంత్ రెడ్డి జూటా మాటలు నమ్మి మళ్లీ మోసపోవద్దని వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పాలకుర్తి నియోజవర్గం కోడకండ్ల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్ లో , రామవరం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మోడీ పాలనలో దేశం అన్ని విధాలా అభివృద్ధి చెందిందని, దేశంలోనే మళ్లీ హ్యాట్రిక్ ప్రధానిగా మోడీ గెలువబోతున్నాడన్నారు. మోడీ తన సర్కార్ లో మహిళలకు పెద్దపీట వేశారన్నారు. కార్యకర్తలు నా గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించాలి. ఎమ్మెల్యేకడియం శ్రీహరి నమ్మించి మోసం చేసే వాడు, ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఏ పార్టీలో కాలు పెడితే ఆ పార్టీకి కష్టాలు మొదలవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జి లేగ రామ్మోహన్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ శ్రీమాన్, మండల పార్టీ అధ్యక్షుడు ఉపేందర్, జిల్లా అద్యక్షులు రంగు రాము, దొంగరి మహేందర్, నాయకులు మాదసి వెంకటేష్, జిల్లా కార్యదర్శి సోమన్న, అసెంబ్లీ కో కన్వీనర్ కోఠి, పిచ్చిరెడ్డి, సామ్రాట్, నాయకులు



శ్రీను, హరిబాబు, సాయి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వర్ధన్నపేటలో కేసీఆర్ రోడ్ షో

**కార్యకర్తలు, ప్రజలకు అభివాదం**

**ఏమీ మాట్లాడకుండానే వెళ్లిపోయిన మాజీ సీఎం**

**టైమ్స్‌ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా:**



బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సోమవారం వరంగల్ జిల్లా వర్ధన్నపేటకు వచ్చారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా వరంగల్ నుంచి ఖమ్మం వెళ్తుండగా మార్గమధ్యంలో వర్ధన్నపేటలో కాసేపు ఆగారు. కొత్త బస్టాండ్ సమీపంలోని వివేకానంద విగ్రహం వద్ద బీఆర్ఎస్ శ్రేణులు, కేసీఆర్ కు సాదర స్వాగతం పలికారు. బస్సులో నుంచే పార్టీ శ్రేణులకు కేసీఆర్ అభివాదం చేశారు. ఆయన మాట్లాడతారని పార్టీ కార్యకర్తలు ఆశించినప్పటికీ సమయం మించిపోతోందనే ఉద్దే శంతో కేసీఆర్ మాట్లాడకుండానే వెళ్లిపోవడంతో కార్యకర్తలు నిరాశకు గురయ్యారు.

# కాంగ్రెస్ కళ్లబొల్లి మాటలు నమ్మి మోసపోవద్దు

**వరంగల్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్**

**టైమ్స్‌ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా:**



కాంగ్రెస్ పార్టీ నాయకుల కళ్ళబొల్లి మాటలు నమ్మి మోసపోవద్దని వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి ఆరూరి రమేష్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో నిర్వహించిన కార్నర్ మీటింగ్ లో మాట్లాడారు. దేశంలో కాంగ్రెస్ పాపాలను కడిగిన పార్టీ బీజేపీ అన్నారు. బీజేపీ రాజ్యాంగాన్ని మారుస్తుందని విషప్రచారం చేస్తున్నారన్నారు. అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఒక్కటైనా పూర్తి స్థాయిలో అమలు చెయ్యలేదన్నారు. ప్రతీ కార్యకర్త సైనికుడిగా పని చేసి బీజేపీ చేసిన అభివృద్ధి వివరించాలన్నారు. తనను గెలిపిస్తే మామూనూర్ ఎయిర్ పోర్ట్ పనులు పూర్తి చేయిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ హన్మకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జి లేగ రాంమోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు వన్నాల శ్రీరాములు, రాజేశ్వర్ రావు, అసెంబ్లీ కన్వినర్ శ్రీమాన్, మండల అధ్యక్షులు వడ్లకొండ రవి, ప్రధాన కార్యదర్శి బూరుగు నవీన్, బీజేవైఎం కన్వినర్ శ్రవణ్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లో చేరిన బీఆర్ఎస్ నాయకులు బోడ అనయ్ డిన్న

**అనుచరులతో భారీగా చేరికలు**

**టైమ్స్‌ఆఫ్ వార్త-ఉమ్మడి వరంగల్ జిల్లా:**



హనుమకొండ జిల్లా కాంగ్రెస్ భవన్లో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సమక్షంలో మాజీ కార్పొరేటర్, బీఆర్ఎస్ నాయకులు బోడ అనయ్ డిన్న నాయకత్వాన సోమవారం 500 మంది అనుచరులతో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా డిన్న మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు, పరిపాలన విధానం, ప్రజలకు అందుబాటులో ఉంటూ సీఎం రేవంత్ రెడ్డి అనుసరిస్తున్న విధానం, రాష్ట్ర ప్రజలలో రోజురోజుకు కాంగ్రెస్ ప్రభుత్వంపై విశ్వాసం పెరుగుతున్న విధానం తనను ఎంతగానో ఆకట్టుకున్నాయని అన్నారు. అందుకే కాంగ్రెస్ పార్టీలో చేరానని, రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయ్యే విధానంలో భాగంగా కడియం కావ్యను గెలిపించి, వరంగల్ గడ్డపై కాంగ్రెస్ జెండాను ఎగురవేస్తామని తెలిపారు. కడియం కావ్య గెలిపుకు తాను, తన అనుచరులు సైనికుల వలె కృషి చేస్తామని తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా కడియం శ్రీహరి, తీన్మార్ మల్లన్న, బంక సరళ సంపత్, చీకటి ఆనంద్, గ్రంథాలయ చైర్మన్ అజిత్ ఖాన్, యాదవ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జల్లెల కృష్ణమూర్తి యాదవ్, ఎండి సల్మాన్, సందీప్ రెడ్డి, క్రాంతి కుమార్, పుల్ల సతీష్, హనుమకొండ సోమయ్య, కోకిల కిరణ్, కోకిల అర్జున్, జనగాని రాజు గౌడ్, మట్టెడ అనిల్, సోమిడీ అనిల్, ఎడ్ల కన్నయ్య, బొక్క అశోక్, ఎండి ఇక్బాల్, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# ఇంతకాలం ఈడీ, సీబీఐ, ఐటీ ఇప్పుడు ఢిల్లీ పోలీసులా?

మొదటి పేజీ తరువాయి)..



విమర్శించారు. సామాజిక మాధ్యమాల్లో ఎవరూ ఏదో పోస్ట్ చేస్తే దానికి టీపీసీసీ అధ్యక్షుడినీ, తెలంగాణ ముఖ్య మంత్రిని అరెస్ట్ చేస్తామంటూ నోటీసులు ఇచ్చేందుకు వచ్చారంటూ ఎద్దేవా చేశారు. బీజేపీని 400 సీట్ల లో గెలిపిస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల రిజర్వేషన్లను రద్దు చేస్తుం దని మరోసారి హెచ్చరించారు. అదే కాంగ్రెస్‌ను గెలిపిస్తే ఆయా రిజర్వేషన్లు కొనసాగు తాయని తెలిపారు. గుజరాత్‌లో అన్ని ఎంపీ సీట్లలో బీజేపీని గెలిపించిన అక్కడి ప్రజలు ప్రధాని మోడీకి అండగా నిలిచారని గుర్తు చేశారు. అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షుడిగా కర్నాటక నుంచి మల్లి కార్జున ఖర్గే ఉన్నారనీ, అందువల్ల కన్నడి గులంతా ఆయనకు అండగా నిలవాలని కోరారు. గుజ రాత్‌లో 26 ఎంపీ సీట్లు ఉండగా, కర్నాటక లో 28 సీట్లు ఉన్నాయని చెప్పారు. గుజరాత్ వర్సెస కర్ణాటకలో కర్నాటక గెలవాలని ఆకాంక్షించారు. తెలంగాణలో ప్రజలు కాంగ్రెస్‌కు అధికార మిచ్చారనీ, కర్నాటక ప్రజలకు ఎలాంటి కష్టమొ చ్చినా అండగా నిలబడతామని హామీ ఇచ్చారు.

# కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వమే..!

మొదటి పేజీ తరువాయి)..



ఒట్లు పెట్టుకుంటాడని ప్రశ్నించారు.
ఆగస్టు 15లోపు రుణమాఫీపై హరీశ్‌రావు రాజీనామా పత్రం ఇస్తే.. ముఖ్యమంత్రి తోక ముడిచాడని విమర్శించారు. బురిడీ కొట్టించి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాన్ని మహిళలకు నెలకు ఇస్తామన్న రూ.2,500 సంగతేంటని అడిగారు. బురిడీ కొట్టించే హామీలపై ప్రశ్నిస్తే నేను జానారెడ్డిని కాదు.. కేసీఆర్ గుడ్లు పీకి గోలీలు ఆడుతా.. పండబెట్టి తొక్కుతా.. చర్లపల్లి జైల్లో వేస్తా.. ఇదీ ముఖ్యమంత్రి మాట్లాడాల్సిన భాషేనా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఓ భయంకరమైన రాజకీయ అనిశ్చితి నెలకొందన్నారు. బీజేపీ రేవంత్‌రెడ్డిని తమ పార్టీలోకి జంప్ చేస్తాడన్నా ఒక్కమాట కూడా ఆయన ఖండించడం లేదన్నారు.

**కనీసం పదెకరాలకైనా రైతుబంధు ఇవ్వాలి..**

ఐదు ఎకరాలకు మించి రైతుబంధు ఇవ్వమనటం కాంగ్రెస్‌కు తగదని కేసీఆర్ అన్నారు. 20, 25 ఎకరాలకు ఇవ్వమంటే అర్థముంటది కానీ పదెకరాలకు కూడా ఎగబెడతమంటే కుదరదన్నారు. ఖమ్మంలో మూడురోజులకోసారి తాగునీళ్లు వస్తున్నాయన్నారు. ఖమ్మం, కొత్తగూడెంకు మెడికల్ కాలేజీ, కేంద్ర ప్రభుత్వం జిల్లాకో నవోదయ ఇవ్వాల్సి ఉండగా కొత్తగూడెంకు ఇచ్చిందా అని ప్రశ్నించారు. వివాదరహితుడైన నామ నాగేశ్వరరావుకు ఓటేసి బీఆర్ఎస్‌ను గెలిపించాల్సిందిగా కోరారు. ఈ రోడ్‌షోలో ఖమ్మం, మహబూబాబాద్ లోక్‌సభ బీఆర్ఎస్ అభ్యర్థులు నామ నాగేశ్వరరావు, మాలోత్ కవిత, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వరరెడ్డి, ఎమ్మెల్సీ, పార్టీ జిల్లా అధ్యక్షుడు తాతా మధుసూదన్, మేయర్ పునుకొల్లు నీరజ, మాజీ మంత్రి పువ్వాడ అజరుకుమార్, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, కందాల ఉపేందర్‌రెడ్డి, బాణోత్ మదన్‌లాల్ తదితరులు పాల్గన్నారు.

## ఎన్నికల్లో డిపాజిట్లు కోల్పోతున్నామని తెలిసినా

# బరిలో వేలాదిమంది అభ్యర్థులు

- **నాడు పార్లమెంట్ జనరల్ కేటగిరీ అభ్యర్థి సెక్యూరిటీ డిపాజిట్ రూ.500లు, ఎస్సీ ఎస్టీలకు రూ.250లు**
- **నేడు జనరల్ అభ్యర్థులకు రూ.25000**
- **ఎస్సీ ఎస్టీలకు రూ.12,500 నామినేషన్ సెక్యూరిటీ డిపాజిట్**

**టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి**

జరుగుతున్న లోక్‌సభ ఎన్నికల్లో ప్రధాన రాజకీయ పార్టీలతో పాటు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు,స్వతంత్ర అభ్యర్థులు వారి గెలుపు ఓటముల తో కుమ్మర ప్రచారాలతో సంబంధం లేకుండా పోటీలో ఉంటారన్న విషయం విధితమే. 1951- 19 52లో దేశవ్యాప్తంగా తొలిసారి జరిగిన పార్లమెంట్ ఎన్నికలు నాటి నుండి ఇప్పటివరకు ఎలక్షన్ కమిషన్ నిర్వహించిన అధ్యయనంలో ఇంతవరకు 71 వేల మంది అభ్యర్థులు వారి డిపాజిట్లు కోల్పోయారని తెలిపింది.అయితే దేశంలో జరిగిన మొదటి సార్వత్రిక ఎన్నికల్లో జనరల్ కేటగిరి అభ్యర్థులు అయితే నాడు వారు చెల్లించే నామినేషన్ సెక్యూరిటీ డిపాజిట్ కింద కేవలం 500 రూపాయలు మాత్రమే చెల్లించాల్సి ఉ ఒడేది. అదేవిధంగా ఎస్సీ ఎస్టీ అభ్యర్థులు కేవలం 250 రూపాయలు మాత్రమే నామినేషన్ సెక్యూరిటీ డిపాజిట్ డి డి లను చెల్లించాల్సి ఉండేది.కాగా సంవత్సరాలు గడుస్తున్న కొద్దీ కేంద్ర ఎన్నికల సంఘం జనరల్ కేటగిరి అభ్యర్థులకు నామినేషన్ డిపాజిట్ 25 వేల రూపాయల డి డి చెల్లించాల్సి ఉ ఒడగా ఎస్సీ ఎస్టీ కేటగిరి అభ్యర్థులు కేవలం 12, 500 రూపాయల డి డి లతో వారి వారి నామినేషన్ ఫారాలను ఆయా జిల్లా రిటర్నింగ్ అధికారులకు చెల్లించాల్సి ఉంటుంది.



**వరుస ఎన్నికల్లో నామినేషన్లు వేస్తూ అలుపెరుగని శివసేన పూస శీనివాస్**

**మోడీ విధానాలను వ్యతిరేకిస్తూ ఆటో రిక్షా పై నామినేషన్**



పాలమెంటు ఎన్నికలు గాని, అసెంబ్లీ ఎన్నికలు గాని వచ్చిన ప్పుడల్లా ప్రజలను ఆకట్టుకునే ఒదుకు తమకట్టు ఒక ప్రత్యేక తను చాటుకునేందుకు వివిధ భంగిమలలో, వివిధ ఆకృ తులలో నామినేషన్ లేస్తూ గుర్తింపు పొందుతారు. ఉ మ్మడి నల్గొండ జిల్లా శివసేన పార్టీ అధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు చేపట్టిన రోజుల్లో 1996లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో శివసేన అభ్యర్థిగా ఉమ్మడి నల్గొండ జిల్లా ఎంపీ అభ్యర్థిగా బరిలో దిగారు. 1999లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో , అప్పట్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హెూం మంత్రి ఎలిమినేటి మాధవరెడ్డి పై శివసేన అభ్యర్థిగా బరిలోదిగి చరిత్ర సృష్టించారు. అప్పట్లో అతని గెలుపు కోసం మహారాష్ట్ర రవాణా శాఖ మంత్రి చంద్రకాంత్ బైరే ప్రచారం నిర్వహించారు. 2009 లో జరిగిన అసెంబ్లీ ఏ ఎన్నికలలో భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గం నుండి శివసేన గుర్తుపై బరిలో దిగి డిపాజిట్ కోల్పోయారు. అనంతరం 2019లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నవోదయ సాగర్ అసెంబ్లీ నియోజకవర్గం నుండి బరిలో దిగారు, ఓటమి పాలయ్యారు. 2020 లో నల్లగొండ వరంగల్ ఖమ్మం నియోజకవర్గాల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి పాలయ్యారు. 2023 జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి డిపాజిట్ కోల్పోయారు. అయినప్పటికీ ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు ఎన్నికల్లో శివసేన పార్టీ కాకుండా ఇతర గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ బీఫామ్ పై బరిలో దిగారు. ఇలా జరుగుతున్న ప్రతి ఎన్నికల్లో కూడా గెలుపు ఓటములతో సంబంధం లేకుండా పోటీ చేస్తూ పత్రిక నానుతున్నాడు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066